స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 98 :: హైదరాబాద్, సోమవారం 17 - 4 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

ద్రావిడ కజగంలో చీలికలు

మద్రాస్, ఏప్రిల్ 16: ద్రావిడ మున్నేత్ర కజగ నాయకుడు సి. ఎన్. అన్నాదొరైతో అభిప్రాయభేదాలు ఏర్పడి కజగమ్‌నుండి ఇ. వి. కె. సంపత్ ఎం. పి. వైదొలగడంతో అతనివెంట దాదాపు 20 వేల మంది సభ్యులుగూడా బయటకు వచ్చి వేరారని వెల్లడి చేయబడినది. ద్రావిడ మున్నేత్ర కజగానికి చెందిన 24 పంచాయత్ బోర్డుల అధ్యక్షులుగూడా కజగంనుండి వైదొలగినట్టు తనకు సమాచారం చేరినదని శ్రీ సంపత్ నేడు తెలిపారు.

క్రమశిక్షణ ప్రాధాన్యం

సరిస్కా, ఏప్రిల్ 16. జాతీయ పునర్నిర్మాణం దృష్ట్యా దేశంలోని యువకులలో క్రమశిక్షణను అభివృద్ధి పరచడానికి తోడ్పడే అన్ని స్కీములు ప్రధానమైనవని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇక్కడ పేర్కొన్నారు.

అల్వార్ కు సమీపంలో గల సరిస్కాలో జాతీయ క్రమశిక్షణ శిక్షణా శిబిరంలో ప్రసంగిస్తూ ఏ యువకులకై క్రమశిక్షణా స్కీములు ఉద్దేశింపబడినవో వారు జాతికి వెన్నెముకవంటివారని, వారి పట్ల ఎక్కువగా శ్రద్ధను కనబరచి, వారిలో ఆరోగ్యకర దృక్పథాన్ని కల్గించడము అవసరమని అన్నారు వీరు.

ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెస్ విజయావకాశాలు

ప్రజలు కాంగ్రెస్‌ను గెల్పించ సిద్ధంగా ఉన్నారని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఉద్యోగావకాశాల హెచ్చింపు

శ్రామికవర్గాల జీవనస్థితిని బాగుచేయాలని ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుని అభ్యర్థన

యమునానగర్ (పంజాబ్), ఏప్రిల్ 16

పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఉద్యోగ అవకాశాల పెంచాలని శ్రామిక వర్గాల జీవన పరిస్థితుల అభివృద్ధిపరచాలని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు మైకెల్ జాన్ కోరారు.

ఐ.ఎన్.టి.యు సి పన్నెండవ వార్షిక సమావేశంలో అధ్యక్ష ప్రసంగంచేస్తూ శ్రీ జాన్ పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు గూడా భాగస్వామ్యం కల్పించాలని పారిశ్రామిక శాంతికి జాతీయ ఉత్పత్తి హెచ్చింపునకు ఐచ్ఛిక మధ్యవర్తిత్వవిధానాన్ని ఆచరణలో పెట్టాలని అభ్యర్థించారు.

ప్రభుత్వ ఉద్యోగుల ఇబ్బందుల పరిశీలనకు విట్లీ కౌన్సిళ్ల పద్ధతిలో సమష్టి సంప్రదింపుల వ్యవస్థను ప్రభుత్వము ఏర్పరచ ఉద్దేశిస్తుంటంపట్ల శ్రీ జాన్ ఆహ్వానించారు. పెరుగుతున్న పబ్లిక్ రంగంలో ప్రభుత్వం పెద్ద యజమానికావున ఆదర్శ యజమానిగా అది వ్యవహరించాలని సూచించారు.

రాజకీయ కుట్రదారుల నుండి ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఇదే ఉత్తమమైన మార్గమని వీరు అభిప్రాయపడినారు. శ్రీ జాన్ 7 వేల పదములు గల తమ అధ్యక్ష ప్రసంగములో మూడవ పరిశ్రామిక వ్యవసాయ కార్మికులు ఉత్పత్తి శక్తి, న్యాయమైన వేతనాలు, వేతన నిర్ణాయక సంఘాలు, కనీస వేతనాల చట్టం, పబ్లిక్ విభాగం, కార్మిక విద్య మున్నగు అంశాల ప్రస్తావించారు.

గతసంవత్సరం ప్రభుత్వోద్యోగులు జరిపిన దేశవ్యాప్త సమ్మె దురుద్దేశపూరితమైనదని, జాతీయ వ్యతిరేకమైనదని, అసాంఘనీయమయినదని వర్ణించారు.

ప్రభుత్వం యజమానిగా ఇంకా చెప్పాలంటే యజమానులు మరియు ఉద్యోగుల సమష్టి ప్రతినిధిగా తన ప్రత్యేక బాధ్యతల నిర్వర్తించడంలో ఎన్నడూ వెనుకాడరాదని ఐ. ఎన్. టి. యు. సి. మొదటినుండి కోరుతూ వస్తున్నదని అన్నారు.

పేకమిషన్ సిఫారిసును ఆమోదించడం వివాదాల పరిష్కారానికి పబ్లిక్ విభాగంలో మధ్యవర్తిత్వ విధానాన్ని అంగీకరించడం ట్రేడ్ యూనియన్ ఉద్యమ చరిత్రలో క్రొత్త అధ్యాయాన్ని తెరుస్తున్నదని వర్ణించారు.

అంతర్జాతీయ పరిస్థితుల సంక్షిప్తంగా ప్రస్తావిస్తూ వైవాదురాక్రమణ తత్వాన్ని నిరోధించుటకు గట్టి కృషిచేయాలని కోరారు. దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానాన్ని విమర్శించారు. ఆఫ్రికాలో తలెత్తుతున్న క్రొత్త రాజ్యాలకు అభినందనల తెలిపారు

మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవాలు

ఇంతవరకు రు 15 వేల విరాళాల సేకరణ

హైదరాబాదు, ఏప్రిల్ 16

రాష్ట్రకమిటీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య అధ్యక్షతన మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవకమిటీ మొన్న గ్రీన్‌ల్యాండ్స్‌లో సమావేశమైంది. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, యితర మంత్రులు ప్రముఖ పౌరులు కూడా పాల్గొన్నారు.

శతాబ్ద్యుత్సవాల కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ అక్బర్ అలీఖాన్ ఎమ్.పి యీవిషయమై యింతవరకు నిర్వహించిన కృషి వివరాలను తెలియజేశారు.

ఈ మాసాంతమునకు ఒక లక్ష రూపాయలు సేకరించాలని కమిటీ కార్యక్రమాలను రూపొందించింది. అయితే యింతవరకు రు. 15 వేలు మాత్రమే సమకూర్చబడినవి ఇంకా విరాళాలు వస్తూనే యున్నవి. వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ రు 7,500 శ్రీ సన్నాలాల్ పిట్టి రు 1,500 విరాళమిచ్చుటయిచటగమనింపదగియున్నది

శతాబ్ద్యుత్సవాలు జంట నగరాలలో ఏప్రిల్ 30, మే 1 న నిర్వహింపబడును. ఏప్రిల్ 30 న ప్రదర్శనా మైదానములో సాయంత్రం 6-30 గంటలకు బహిరంగ సభ అతర్వాత విందు కార్యక్రమం యేర్పాటు చేయబడినవి. బహిరంగ సభకు గవర్నర్ శ్రీ సచార్ అధ్యక్షత వహిస్తారు. ఈ విషయంలో మేయర్ శ్రీ దుర్గాభాయి యెత్తున యేర్పాట్లు చేయించుచున్నారు.

ఇట్టి బహిరంగసభ మరొకటి మే 1 న సికింద్రాబాదులో నిర్వహింపబడుతుందట రాష్ట్రమునందలి యితర నగరాలలోకూడ ఉత్సవాల నిర్వహణకు యేర్పాట్లు జరుగుచున్నవి. ——

కలప దొంగలకు ఒక నెల జైలు శిక్ష

మున్సిఫ్ మేజిస్ట్రేట్ తీర్పు

నిజామాబాద్, ఏప్రిల్ 16

నిజామాబాద్ తాలూకా మల్లారం, సిర్పూరు, మల్కాపూర్ గ్రామాలకు సమీపంలోని అడవులనుంచి దొంగతనముగా కలప (కర్రెబు) చేరవేస్తున్న ముగ్గురు దొంగలు సొత్తుతోసహా ఫ్లైయింగ్ స్క్వాట్ అమీన్ శ్రీ శ్రీనివాసరావుకు పట్టుబడ్డారు. ఆయన వీళ్ళపై పెట్టిన దొంగతనపు కేసును నిజామాబాదు మున్సిఫ్ మేజిస్ట్రేట్ విచారించి ఒక్కొక్కరికి ఒక నెల శిక్ష రూ. 20 లు జరిమానా విధించారు. (మా. వి.)

మిర్జాలగూడ, మేడ్చల్ గ్రామాలు

హాయిదరాబాదు మునిసిపల్ హద్దులలోనికి తెచ్చుట లాభకరమని హాయిదరాబాదు మేయర్ అభిప్రాయం

సికింద్రాబాద్, ఏప్రిల్ 16

ఏప్రిల్ 12వ తేదీన మేడ్చల్ ప్రాథమిక శిక్షణా పాఠశాల 6 వ వార్షికోత్సవ సందర్భమున హైదరాబాదు మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ అధ్యక్షత వహించి పౌరశ్రేయస్సు, సత్వర అభివృద్ధి దృష్ట్యా మిర్జాలగూడ, మేడ్చల్ గ్రామములు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను హద్దులలోనికి తెచ్చుట శ్రేయస్కరము కాగలదని తన అభిప్రాయమనియు, యీ విషయము తన సహచరుల ముందుకు తీసుకొని రాబడగలదని వాగ్దానము చేశారు. మేడ్చల్ ప్రాథమిక శిక్షణా పాఠశాలా స్థలమును విరాళమిచ్చిన మాజీజస్టిస్ లక్ష్మారెడ్డి త్యాగాన్ని ప్రశంసించారు. పాఠశాల కృషిని, ప్రగతిని అభినందిస్తూ "శాంతి నికేతనం" వాతావరణాన్ని స్ఫురింపచేస్తున్నదని వ్యక్తం చేశారు

శ్రీ వేదప్రకాశ్ దుసాజ్‌కు స్వాగతం తెలుపుతూ వార్షిక నివేదికలో ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణారావు పాఠశాల తెలంగాణా ప్రాంతమునకు బేసిక్ ట్రెయినింగ్ కాలేజిగ మార్పు వలెనని, జిల్లా ప్రముఖుల ప్రాతినిధ్యాన్ని గురించి వివరించారు. పాఠశాలలో గాంధీజీ విగ్రహము నెలకొల్పుటకు విరాళమునిచ్చుటకు వాగ్దానమును చేసిన శ్రీ రంగరాజా నారాయణగారి దాతృత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు.

సర్వోదయ మందిర్‌లో జరిగిన వార్షికోత్సవ సభలో లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ వి. పి రాఘవాచారి ప్రసంగిస్తూ తృతీయ పంచవర్ష ప్రణాళికలో నిర్బంధ ప్రాథమిక విద్య జయప్రదమొనర్పవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై నున్నదని వక్కాణించారు.

మేడ్చల్ సమితి బ్లాక్ శాఖాధికారి అధ్యక్షులు శ్రీ భోజయ్య, తృతీయ ప్రణాళికా కాలములో ప్రతి ఉపాధ్యాయునికి నివాస స్థలము ఏర్పాటు చేయబడగలదని ప్రకటించారు. బోధన్‌లో జరుగబోవు స్టేట్ టీచర్స్ యూనియన్ వార్షిక సమావేశమునకు రు. 16 విరాళము ప్రకటించారు.

పాఠశాలలో అధ్యాపకులు శ్రీ ఎస్.కె. వి. వి. రాఘవాచారి యేర్పాటు చేసిన ఫొటోగ్రాఫిక్ బేసిక్ ఎజుకేషన్ ప్రదర్శనాన్ని మేయరు ఆవిష్కరించారు. శ్రీ యం. రామకృష్ణ పార్టీచే సాంస్కృతిక కార్యక్రమానంతరం కమ్యూనిటీ విందు జరిగింది. వార్షికోత్సవ సభ జయప్రదమవాలని కోరుతూ స్టేట్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ రామచంద్రసింగ్ ప్రత్యేక సందేశం పంపారు.

ఎన్నికలలో ప్రచారానికి ఉత్కళ కాంగ్రెస్‌కు ఆంధ్ర సహాయం

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఒరిస్సాలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ విజయావకాశాలు బాగుగా కాన్పిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఇక్కడ సూచించారు.

రాయపూర్ నుండి నేటి సాయంత్రం శ్రీ సంజీవరెడ్డి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. వీరి వెంట ఉత్కళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి పట్నాయక్‌గూడా వచ్చారు. బేగంపేట విమానాశ్రయంవద్ద వీరికి ఉపముఖ్యమంత్రి శ్రీ. వి. రంగారెడ్డి ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డి మాజీ మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి స్వాగతం చెప్పారు.

ఒరిస్సా ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్‌ను అధిక మెజారిటీతో అధికారంలో ఉంచదలుస్తున్నారని పత్రికా ప్రతినిధులకు కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు ఒక పత్రికా ప్రతినిధి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ తాము వచ్చే ఎన్నికలలో శాసనసభా స్థానానికిగాని, పార్లమెంటుకుగాని పోటీచేయబోవడం లేదన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు మరియు పట్నాయక్ ఎ. పి. సి. సి అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజుతో సంప్రదింపుల జరుపుతారు. ఒరిస్సా ఎన్నికలలో ఉత్కళ కాంగ్రెస్‌కు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఏ విధంగా తోడ్పడగలదో తెలుసుకుంటారు. విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తలు కోరాపుట్ గంజాం ప్రాంతాలలో ఒరిస్సా కాంగ్రెస్‌కు ప్రచారం చేయడానికి బాగా ఉపకరించవచ్చును.

ఒరిస్సా ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు త్వరలో నిర్ధారితం చేయబడగలవు.

కాంగ్రెస్ ప్రతిపక్షాల ఓడించడానికి ఐక్యంగా ఉన్నదని ఈ ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉన్నదని శ్రీ రెడ్డి తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కమ్యూనిస్టు పార్టీలో ప్రజాస్వామ్య పద్ధతులకు అనుగుణంగా ఎట్టి మార్పులు వచ్చినా తాము ఆహ్వానించగలమన్నారు వచ్చే ఎన్నికలకు అభ్యర్థుల నిలబెట్టదలుస్తుండగా సర్వోదయ మేలాలో కాంగ్రెస్ వారు ఎలా పాల్గొనబోతున్నారన్న ప్రశ్నకు అది ఎన్నికలలో పోటీ చేయదలుస్తున్నటుల తామెరుగమన్నారు.

ఆంధ్ర రాజకీయాల గూర్చి ప్రశ్నింపగా దేశంలోని మరే రాష్ట్రాలకు సంబంధించి అడిగినా చెప్పగలమని ఆంధ్రప్రదేశ్‌ను గూర్చి ఎట్టి ప్రశ్నల వేయరాదని కోరారు. 18 వ తేదీన కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ వెళ్ళుతున్నారు. ఏప్రిల్ 20 న గుజరాత్ పర్యటనకు వెళ్ళుతారు. జూన్‌లో ఆంధ్రప్రదేశ్‌లో 10 రోజుల పాటు పర్యటిస్తారు

జనరల్ ఎన్నికల తర్వాత శ్రీ సంజీవరెడ్డి కొన్ని విదేశాల పర్యటనకు గూడా వెళ్ళే అవకాశం కలదు.

కేరళ మిశ్రమ ప్రభుత్వంలో విభేదాలు లేవట

త్రిచూర్, ఏప్రిల్ 16

తాము మిశ్రమంగా యేర్పాటు చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వంలో తమ కేలాంటి విభేదాలు లేవని కేరళ కాంగ్రెస్, ప్రజా సోషలిస్టు, ముస్లిం లీగ్ పార్టీలకు చెందిన నాయకులు నిన్న పునరుద్ఘాటించారు. తమలో భేదాలున్నవని లేవదీసిన వదంతులు తమకు పడరానివారు కల్పించినవని వారన్నారు.

నిన్నచట ప్రారంభమైన త్రిచూర్ జిల్లా ముస్లింలీగ్ రెండురోజుల సదస్సు సందర్భంగా యేర్పాటు చేయబడిన యూనిటీ సెషన్‌లో శ్రీయుతులు ఆర్. శంకర్, కె. చంద్రశేఖరన్, జనాబ్ మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుచు పై విధంగా అన్నారు.

కేరళ అభివృద్ధికి మూడు పార్టీలు కలిసియుండుట మిక్కిలి అవసరం. కేరళలోని ముస్లింలీగ్ మత పాలిక పార్టీకాదు. అది ప్రజాస్వామ్య సిద్ధాంతాల రీత్యానే పనిచేయుచున్నదని సదస్సు వారంభిస్తూ శ్రీ చంద్రశేఖరన్ అన్నారు.

మతపాలిక పార్టీలను ఎన్నికలలో పాల్గొనకుండా నిషేధించాలను ప్రతిపాదనలను శ్రీ ఆర్. శంకర్ ప్రస్తావించి మతపాలిక పార్టీ అంటే యేమిటో మొదట నిర్వచించాలని ఆతర్వాతే నిషేధం అమలుజరుపాలని అన్నారు.

ప్రజల సహకారంతో గ్రామీణ ఆస్పత్రులు

పథక పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడిన వైనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ప్రజాసహకారంతో, పాధ్యమైనంత తక్కువ ప్రభుత్వ సహాయంతో దేశంలో గ్రామీణ ఆస్పత్రులను నెలకొల్పు ఒకపథకాన్ని పరిశీలించుటకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను భారత ప్రభుత్వ సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ కోరిందని భావించబడుచున్నది.

ప్రతి సి. డి. బ్లాకులోను నెలకొల్పిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 3 ప్రసూతి కేంద్రాలు, శిశు సంక్షేమ కేంద్రాలు జనాభా 60 లేక 70 వేలు వున్న బ్లాక్ ప్రాంతాలకివి సరిపోవటం లేదన్న అభిప్రాయంతో యీ గ్రామాలలో వైద్య సౌకర్యం తృప్తికరంగా లభించేందుకు స్థానిక ప్రజలు, ప్రైవేటు వైద్యులు యేర్పాటు చేసుకొని నిర్వహించుకొనే వైద్యసంస్థలకు ప్రభుత్వం సహాయం చేసే ప్రతిపాదన యీమంత్రిత్వశాఖ దృష్టిలో వున్నదని తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనను ప్రయోగాత్మకంగా రెండేళ్ళక్రితం ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లా ధనౌరా గ్రామంలో అమలుపర్చటం జరిగింది ప్రజలుయిచ్చిన విరాళాలతో అక్కడ ఆస్పత్రి నెలకొల్పబడింది. గ్రామస్తులనుంచి విరాళాలను సేకరించే బాధ్యతను సాగర్ క్షేత్ర వికాస్ అనే స్థానిక సంస్థ నిర్వహించింది.

1958 నుంచి శ్రీనికేతన్ పరిసర గ్రామాలలో సహకార ఆరోగ్యసంస్థల పథకం నిర్విఘ్నంగా నిర్వహించబడటమేకాక అవి ప్రజాసేవ చేస్తున్న కారణాన దేశంలో మిగతాప్రాంతాలలో యిలాంటి సంస్థలు తమ కర్తవ్యాన్ని తృప్తికరంగా నిర్వహిస్తున్నాయనే చెప్పవచ్చు పంచాయతీ రాజ్ సంస్థలు దేశంలో అవతరిస్తున్నాయి. పంచాయతీలు, పంచాయతీ సమితులు యీకర్తవ్యాన్ని స్వీకరించి స్థానికంగా లభించే అవకాశాలతో వైద్య సంస్థలను తమ ప్రాంతాలలో నెలకొల్పటం అవసరం వీటి నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తాలను భరించుటకు స్థానికసంస్థలనుంచి గ్రామస్థులనుంచి విరాళాలను సేకరించుటకు కృషి చేయవలసి వుంటుంది.

హుసేన్‌సాగర్‌లో 32 గంటల ఈత పూర్తి

శ్రీ సి. నరసింహ ఘనవిజయం

హైదరాబాద్, ఏప్రిల్ 16

32 గంటలు హుసేన్ సాగరులో నిర్విరామంగా సి. నరసింహ అనునాతను ఈత ఈదాడు. ఈతని వయస్సు 21 సంవత్సరాలు, సెంట్రల్ రైల్వే ఉద్యోగి. అగు నరసింహా కాళ్ళు, చేతులు బంధించుకొని యీ ఈతకు ఉపక్రమించాడు.

నిన్న ఉదయం 10-16 నిముషాలకు నరసింహ చెర్వులో ఈతను ఉపక్రమించాడు. నిర్ణీత కాలాన్ని పూర్తి చేసినమీదట ఈతని కొరకు ఉంచబడిన లోటులో వొడ్డుపు తీసుకొని రాబడినాడు. చాలామంది ప్రజ వీరికి అభినందనలు తెలిపారు. సెంట్రల్ రైల్వే సికిందరాబాదు డివిజన్ సూపరింటెండెంట్ రఫి హైదరీ, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నరసింహా ఈతను పూర్తిచేయడాన్ని చూచారు.

హనుమాన్ వ్యాయామశాలలో శిక్షణ పొందిన నరసింహా చెర్వుగట్టు పైకి వచ్చిన తరువాత అక్కడ గల చిన్న గుడి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రార్థన చేశారు. అతని తల్లిగూడా యీ దృశ్యాన్ని చూచుటకు వచ్చింది. ఐ. జి. పి. శ్రీ ఎ. కె. కె. నంబియార్ నరసింహా పట్టుదలను, ధైర్యాన్ని ప్రశంసించారు; అతనికి పుష్పమాల వేశారు. శ్రీ వాసుదేవనాయక్ ఎం. ఎల్. ఏ. మీడ్లుకు బహూకరించారు. తరువాత నరసింహా వైద్య పరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకొని వెళ్ళబడినాడు.

కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా శ్రీ అజయ ఘోష్ ఎన్నిక

లుముంబా నగర్‌లో పదిరోజుల సభల సమాప్తి

లుముంబానగర్ (విజయవాడ), ఏప్రిల్ 16

భారత కమ్యూనిస్టుపార్టీ క్రొత్త జాతీయ కౌన్సిల్ శ్రీ అజయఘోష్‌ను ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నుకున్నది.

క్రొత్త జాతీయ కౌన్సిల్‌కు 110 మంది సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నుకున్న తర్వాత భారత కమ్యూనిస్టుపార్టీ పది రోజుల మహాసభలు సమాప్తమైనవి

ఎన్నికల ఫలితాల వెల్లడిస్తూ నూతన ప్రధాన కార్యదర్శి అజయ ఘోష్ కార్యవర్గం సెక్రటేరియట్ కంట్రోల్ కమిషన్ క్రెడెన్షియల్ కమిషన్‌లాంటి యితర సంఘాల సభ్యుల ఎన్నిక తగువ్యవధి లేనందువల్ల జరుపబడలేదని వీని ఎన్నికలు తర్వాత జరుపబడగలవని పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఘోష్ చాలా అలసినట్టుగా కన్పించారు. అధికార ముహాయిదా తీర్మానం ప్రతిపాదించేప్పుడు తాము అందజేసిన వ్రాత ప్రసంగము రిపోర్టులాంటిదని, ఈ రిపోర్టును మహాసభ అధికార తీర్మానానికి ఆమోదించిన సవరణల దృష్ట్యా దానికి అనుబంధంగా అందజేయుటకు తమకు అధికారమివ్వబడినదని తెలిపారు. కొద్దిరోజులలోగా రాజకీయ తీర్మానము తుది స్వీరూపంలో విడుదల చేయబడగలదని సరు సూచించారు.

పార్టీ వర్గాల్లో పొడచూపినవన్న విభేదాలు మహాసభలో జరిగిన చర్చల దృష్ట్యా సర్దుబాటయినవా? అన్న ప్రశ్నకు శ్రీ ఘోష్ అవును అని సమాధానమిచ్చారు.

అంతరిక్ష విజయ ఫలితాలు

మానవాభ్యుదయమునకు వినియోగించ రష్యాదీక్ష

న్యూయార్క్, ఏప్రిల్ 16

రష్యాజానుసాధించినఅంతరిక్షవిజయ ఫలితాలను సమస్త మానవాళి సేవకై వినియోగించుటకు దీక్ష వహించిందని అంతరిక్ష విజయంపై ఐక్యరాజ్య సభ్యులు అంపిన సందేశాలకు కృతజ్ఞత తెలుపుతూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో రష్యా ప్రతినిధి ప్రకటించారు.

"అంతరిక్ష విజయం ఒక రష్యా ప్రజలదేకాక సమస్త మానవాళిదని రష్యా భావిస్తుంది. ప్రపంచ మందలి ప్రతియొక్క అభ్యుదయమునకు, సంతోషమునకు, సంక్షేమమునకు అంతరిక్ష విజయ ఫలితాలను సోవియట్ యూనియన్ సంతోషంగా అందజేస్తుంది. యుద్ధమునకు కాదు ప్రజల శాంతిభద్రతలకు" అని ఆప్రకటనలో పేర్కొనైనది.

పంజాబిసూబా లభించకున్న శాంతియుత పోరాటం

సాగించగలమని మాస్టర్ తారాసింగ్ ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 16

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ మధ్య సంప్రదింపుల ఫలితం దాదాపు ఒక సంవత్సరములో కలుగవచ్చని మాస్టర్ తారాసింగ్ నిన్న యిచట, ఆశాభావం ప్రకటించారు.

సంప్రదింపులు విఫలమయితే శాంతియుత పోరాటమునకన్నా సిక్కులకు మార్గాంతరములేదు. పంజాబిసూబా కోరిక సిక్కుల ప్రధాన కోరిక- ఎట్టి పరిస్థితులలోను సూబాను మాత్రము కోల్పోవుట మాకిష్టం లేదని ఆయన అన్నారు.

అఖిలభారత ప్రకృతి చికిత్స వైద్యమహాసభ

సర్వోదయపురంలో

సర్వోదయపురం, ఏప్రిల్ 16

ఈనెల 18, 19, 20 తేదీలలో ఇక్కడ జరుగనున్న సర్వోదయ మహాసభలకు అఖిలభారత ప్రకృతివైద్యులు హాజరవుతున్నారు. 19వ తేది రామకృష్ణ ప్రకృతి ఆశ్రమం, భీమవరంలో అఖిలభారత ప్రకృతి చికిత్స వైద్య మహాసభ జరుగనున్నది. శ్రీ ఆర్య నాయకమ్ (సేవాగ్రామ్, వార్ధా) గారు ఈ సభకు అధ్యక్షత వహిస్తారు శ్రీ శ్రీమన్నారాయణ (ప్లానింగ్ సభ్యుడు) సభను ప్రారంభిస్తారు. అఖిలభారతమునుంచి వచ్చిన వివిధ ప్రాంతీయ ప్రకృతి వైద్యులు ఇందులో పాల్గొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు సైనిక పాఠశాలలు కావాలి

కేంద్ర రక్షణ మంత్రికి ఆంధ్ర ఎం.పిల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఆంధ్ర ప్రాంతపు పార్లమెంటు సభ్యులు నిన్న యిక్కడ కేంద్రరక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యను కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లో సైనిక పాఠశాల నొక దానిని నెలకొల్పవలసిన అవసరాన్ని గురించి వివరించారు.

కాంగో పార్లమెంటు సమావేశం వెంటనే జరిపించాలి

కొత్త సంప్రదింపుల సంఘ నిర్మాణానికి జనరల్ అసెంబ్లీ అభ్యర్థన

ఐక్యరాజ్య సమితి, ఏప్రిల్ 16

కాంగో పార్లమెంటును వెంటనే సమావేశపరచాలని కాంగోకై క్రొత్త రాజీ సంప్రదింపుల సంఘాన్ని ఏర్పరచాలని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కోరినది.

బెల్జియం మరియు సమితితో సంబంధంలేని ఇతర విదేశీ సైన్యాలు సైనిక సలహాదారులు కాంగోనుండి వెళ్లిపోవాలని జనరల్ అసెంబ్లీ గత రాత్రి కోరినది ఇతే ఈ వర్గాల ఉపసంహరణకు 21 రోజుల కాల పరిమితిని నిర్ణయించాలని ఆఫ్రికా, ఆసియా రాజ్యాలు చేసిన ప్రయత్నం జనరల్ అసెంబ్లీ ఆమోదాన్ని పొందలేకపోయినది.

ప్రత్యేకించి వివాహములకు శుభ కార్యములకు
పారస్, తారుబన, జంగుల, టిస్సు చీరెలు
రూ॥ 100 మొదలు, 500 వరకు
తగిన బ్లౌజులు రూ॥ 10 నుంచి 60 వరకు
అన్నిరకముల, పట్టు, శిల్కు, నూలు, చీరెలు లభించును
యెల్లప్పుడు రాగలరని ప్రార్థన
NN
నోలకంఠం సర్సిములు
సిల్కు చీరెల బట్టల దుకాణం

ఉస్మానియా ఎం.బి; బి.ఎస్. ఫలితాలు

హైదరాబాదు, ఏప్రిల్ 16

1961 మార్చిలో నిర్వహింపబడిన ప్రథమ, ద్వితీయ మరియు ఫైనల్ పరీక్షల ఫలితాలు దిగువ ప్రకటింపబడినవి.

ప్రథమ పరీక్ష

ఈక్రిందిఅభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:
1 3 4 6 7 8 10 11 18 20 23 24 25 26 28 31 34 35 38 41 43 45 46 49 54 56 58 59 60 62 63 67 68 78 81 83 84 85 86 89 90 (అనాటమిలో డిస్టింక్షన్) 93 96 98 99 102 5 8 12 13 17 20 21 22 24 26 29 34 35 37 (ఫిజియాలజీలో డిస్టింక్షన్) 38 (అనాటమిలో డిస్టింక్షన్) 43 44 46 (ఫిజియాలజీలో డిస్టింక్షన్) 47 51 54 57 59 61 64 65 67 69 71 72 73 75 79 81 85 87 89 91 92 94 96 99

ఈ క్రింది వారు పూర్తి చేశారు:
16 42 48 53 153 82.

అనాటమిలో మాత్రమేఉత్తీర్ణులైనవారు: 9 13 14 15 17 22 27 29 30 32 33 36 39 40 47 51 52 55 69 73 82 91 95 97 100 6 10 14 15 19 25 28 31 36 39 42 56 62 63 66 83 88 90.

ఫిజియాలజీలో మాత్రమే ఉత్తీర్ణులైనవారు: 37 71 77 101 49 55 74.

ద్వితీయ పరీక్ష

ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు: 200 4 11 13 17 23 28 33 34 35 45 46 48 50 51 54 55 59 83 84 85 86 87 89 93 94 95 96 97 300 2 3 6 7 10 12 15 16 17 27 34 35 36 37 40 51 57 63 65 66 67 70 71 74 77 79 82 83 84 94 96 400 9 10 11 15 16 18

భోరెన్విక్ మెడిసిన్‌లో డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులయినవారు 206 9 37 58 79 81 91 305 11 14 21 29 32 38 42 73 87 89 95 414

ఈక్రిందివారు పరీక్ష పూర్తిచేశారు 20 12 3 12 19 20 26 27 29 30 31 36 38 39 41 62 63 64 65 67 68 69 71 73 74 75 76 77 78 80 99 301 20 22 23 24 26 30 44 45 46 47 49 50 52 54 85 97 99 401 3 17

(ఫైనల్ పాత, కొత్త నిబంధనలు)

ఈక్రిందివారు ఉత్తీర్ణులైనారు:- 422 24 25 26 28 30 32 34 35 37 38 39 44 45 46 48 49 52 53 54 55 56 57 58 59 60 61 62 67 69 73 75 76 77 78 79 80 81 82 83 84 86 90 92 94 502 3 6 7 8 9 10 14 17 18 21 22 23 24 25 26 29 30 32 33 34 35 36 38 39 40 41 42 48 50 51 52.

మిడ్ వైఫరీలో 486 507 డిస్టింక్షన్ సాధించినారు.

ఈక్రిందివారు పరీక్ష పూర్తిచేశారు 420 33 63 65 66 88 89 91 95 97 99 511 12 15 16 37 43 44 53 54 55.

(గ్రూపులలో మాత్రమే ఉత్తీర్ణులైనవారి ఫలితాలు స్థలాభావంవల్ల ప్రకటించలేదు).

సెంట్రల్ రైల్వే
నోటీసు

ఇందుమూలముగా ప్రయాణీకులకు తెలియజేయునదేమనగా 1961 వ సం॥ము జూన్ 1 వ తేదీ నుండి లగ్గేజీకి ఉచిత అలవెన్సు పొందుటకుగాను అమలులోనున్న సీజన్ టిక్కెట్లు లిపే పద్ధతి రద్దు చేయబడును

లగ్గేజి బుకింగ్ వ్యక్తిగతమైన సీజన్ టిక్కెట్లపిద యిచ్చుట ప్రవేశపెట్టబడును.

సెంట్రల్ రైల్వే
టెండరు

హైద్రాబాదు స్టేషన్ లోను లేక స్టేషనుకు "చిన్నతరహా వస్తువులు" మరియు పార్సిళ్ళు ట్రాఫిక్ బుక్ కొరకు వసూలు చేయుట, ఇచ్చుట సందర్భమున అసిలిరీ సర్వీసుల పనికొరకు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే, బొంబాయి వి. టి. వారు 15-5-1961 మధ్యాహ్నం 15-00 గం॥ వరకు అందుపట్టు సీల్డు టెండర్లు కోరుచున్నారు

టెండర్లు పరిశీలించుటకు గల నిర్ణీత టెండరుఫారములు, నిబంధనలు మరియు గెలుపొందిన టెండరుదారు ప్రవేశమునకుగల అగ్రిమెంటు ఫారములను డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారి కార్యాలయమునుండి 10-5-1961 మధ్యాహ్నం 15-00 గం॥ వరకు పెట్టుకు రు. 2/- చెల్లించి పొందవచ్చును. ఈ పైకం వాపసు యివ్వబడదు.

టెండర్లు 18-5-1961 మధ్యాహ్నం 15-30 గం॥ చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే, బొంబాయి వి. టి. వారి కార్యాలయములో తెరువబడును. ఈ సమయమున టెండరుదార్లు లేక వారి ప్రతినిధులు హాజరు కావచ్చును.

సెంట్రల్ రైల్వే
టెండరు

గుల్బర్గా స్టేషన్ లోను లేక స్టేషన్ కు "చిన్నతరహావస్తువులు" మరియు పార్సిళ్ళు ట్రాఫిక్ బుక్ కొరకు వసూలుచేయుట, ఇచ్చుట సందర్భమున అసిలిరీ సర్వీసుల పనికొరకు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, వి. టి. బొంబాయి వారు 15-5-1961 మధ్యాహ్నం 15-00 గంటవరకు అందుపట్టు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

టెండర్లు పరిశీలించుటకు గల నిర్ణీత టెండరు ఫారములు, నిబంధనలు మరియు గెలుపొందిన టెండరుదార్లు ప్రవేశమునకుగల అగ్రిమెంటుఫారములు, డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, షోలాపూర్ వారి కార్యాలయమునుండి 10-5-61 మధ్యాహ్నం 15-00 గం॥ వరకు పెట్టుకు రు 2/- చెల్లించి పొందవచ్చును. ఈ పైకం వాపసు యివ్వబడదు.

టెండర్లు 18-5-1961 మధ్యాహ్నం 15-30 గం॥ చీఫ్ కమర్షియల్, సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే బొంబాయి వి.టి. వారి కార్యాలయములో తెరువబడును. ఈ సమయమున టెండరుదార్లు లేక వారి ప్రతినిధులు హాజరు కావచ్చును.

నేటి రాత్రి
కళాదర్పన్స్:
రిక్షావాల
కా॥ జానీవాకర్, అనిశాగువా, రాధాకిషన్, కుల్‌దీప్, జగ్‌దేవ్, మిశోముంతాజ్.
అశోక్ - హైద్రాబాద్
మనోహర్ - సికింద్రాబాద్
ఆటలు : 6 30 మరియు 9 30.
—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.
(Trupix)

నేటి నుండి 23 వరకు
మ్యాట్నీషో 2-30 గం॥
A. V. M. ప్రొడక్షన్స్ వారి
వదిన
కా॥ సావిత్రి, నాగేశ్వర్ రావు, రేలంగి.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

త్రొందవేడు పార్లమెంటు కార్యకలాపాల సమీక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

1960లో లోకసభ మూడు సమావేశాలు జరిపింది. వీటికి మొత్తం 182 రోజులు పట్టింది. కాగా వీటిలో సరిగ్గా 121 రోజులు సభ వారు పనిచేశారు. రాజ్యసభ నాలుగు సమావేశాలు జరిపింది. వీటికై పట్టిన మొత్తం 16 రోజులలోను సమావేశాలు సరిగ్గా 86 రోజులు జరిగాయి.

ఈ సంవత్సరంలో రెండు సభలలోను కలిపి మొత్తం 317 గంటలపాటు చర్చించిన తరువాత పార్లమెంటు 15 అధికార బిల్లులు ఆమోదించింది. వీటిలో 18 బిల్లులు ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందినవి. మరికొన్ని ఇతర మంత్రిత్వ శాఖలకు చెందినవి. 8 బిల్లులు దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖకు మరో 8 బిల్లులు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందినవి. రక్షణ, శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలు, పర్కు, గృహ నిర్మాణం, సరఫరా, రేడియో సమాచార మంత్రిత్వ శాఖలు తలకొకటి చొప్పున బిల్లులు ప్రవేశపెట్టగా ఉక్కు, గనులు, ఇంధనము, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వ శాఖలు, అణుశక్తిశాఖ ఎట్టి బిల్లుగాని తలపెట్టలేదు ప్రయివేటు సభ్యులు క్రిమినల్ ప్రాసీజర్ కోడును సవరించేందుకు ఒక బిల్లు అవాధ శరణాలయాలు ఇతర ధర్మాలయాలపై అజమాయిషీని అభిలషిస్తూ, మరొక బిల్లు మొత్తం రెండు బిల్లులు ప్రతిపాదించగా పార్లమెంటు వాటిని ఆమోదించింది. ఈ సంవత్సరంలో ప్రయివేటు సభ్యులు లోకసభలో 34 రాజ్యసభలో 7 మొత్తం 41 బిల్లులు ప్రవేశపెట్టారు.

లోకసభ బడ్జెటు, ఇతర ఆర్థిక విషయాలను గురించి మొత్తం 32 గంటలు పైచిలుకు చర్చించింది ఇందులో 1960-61 వ సంవత్సరపు సాధారణ బడ్జెటుపై 20 గంటల సేపు చర్చ జరిపింది. మిగిలిన వ్యవధిలో అనుబంధ పద్దులను పరిశీలించింది. వివిధ మంత్రివర్గ శాఖల ఖర్చుకు గ్రాంట్ల విషయమై లోకసభలో 183 గంటలపాటు చర్చించింది.

ఆహార, వ్యవసాయ, సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖల డిమాండ్లు పరిశీలించడానికి అన్ని శాఖలకంటె ఎక్కువ సేపు చెరి 11 గంటలకు పైగా పట్టింది. న్యాయమంత్రిత్వశాఖ పద్దుల పరిశీలన నిమిత్తము అన్ని శాఖలకంటె చాల తక్కువ కాలం సుమారు 4 గంటలు పట్టింది.

రైల్వే బడ్జెటు - రైల్వే అనుబంధ పద్దులు, రైల్వేల ఆదాయంలో నుండి యీయబడే విరాళానికి సంబంధించిన ఒప్పందం గురించి చర్చించడానికి దాదాపు 86 గంటలు పట్టింది.

ప్రధానంగా ఆర్థికేతరమైన విషయాలకు సంబంధించిన తీర్మానాలు, నివేదికలు, ఇతర కార్యకలాపాలవంటి పరిశీలనకు లోకసభ దాదాపు 160 గంటలు వినియోగించింది. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం అభినందన తీర్మానంపై జరిగిన చర్చకు 20 గంటలు పట్టింది

తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా ప్రతిని పరిశీలించడానికి 22 గంటల పైచిలుకు అంతర్జాతీయ పరిస్థితి, విదేశ వ్యవహారాలు పరిశీలించడానికి దాదాపు 20 గంటలు పట్టింది. ఇక రాజ్యసభలో జరిగిన సాధారణ బడ్జెటు పరిశీలనకు 15 గంటలు, రైల్వే బడ్జెటుపై చర్చకు సుమారు 18 గంటలు పట్టింది. ఈ సభలో వైదేశిక విధానాన్ని గురించి 15 గంటలపాటు చర్చ జరిగింది ప్రణాళిక ముసాయిదాను పరిశీలించడానికి 13 గంటలు, రాష్ట్రపతి ప్రసంగము అనంతరం అభినందన తీర్మానముపై చర్చకు 11 గంటలు పట్టింది. పార్లమెంటులో ఆసక్తి చూపిన అనేక విషయాలలో క్రీడలు, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ, వస్త్రాల ధరలువంటివి కూడా ఉన్నాయి.

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ పార్లమెంటులో నిర్వహించే శాసన నిర్మాణ కార్యకలాపాలను ఇతర అధికార వ్యవహారాలను ఆయా సభల వ్యవహార సలహా సంఘాలతో సంప్రదించి ముందుగా క్రమపరచి సమన్వయ పరుస్తుంది.

పార్లమెంటు సభలలో జరిగే చర్చలేకాకుండా పార్లమెంటు నియమించిన అనేక సంఘాల ద్వారా కూడా పార్లమెంటరీ వ్యవహారాలు కొనసాగుతూ వుంటాయి. ప్రధానమైన బిల్లుల వివరాలను పరిశీలించేందుకు ప్రత్యేక సంఘాలు ఉంటాయి. ఇవికాక పబ్లిక్ నిధుల ఖర్చు వివరాలను పరిశీలి చే పబ్లిక్ అకౌంట్ల సంఘం (దీనిలో ఉభయ సభలకు ప్రాతినిధ్యం ఉంటుంది), పొదుపు వ్యవస్థలో అభివృద్ధి, పరిపాలనలో సామర్థ్యం పెంపొందించుటకు తీసుకొనవలసిన చర్యలను పరిశీలించే అంచనాల సంఘం (లోకసభకు చెందినవి) ఏర్పాటై వున్నాయి.

ఇవి కాకుండా వివిధ మంత్రిత్వ శాఖలకు అనుబంధంగా ఇష్టాగోష్ఠి సంప్రదింపు సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల సమావేశాలలో పర్యవేక్షణ పరిపాలన, శాఖల నిర్వహణ, విధానాలకు సంబంధించిన విషయాలపై మంత్రులతోను, ఉన్నతాధికారులతోను సభ్యులు చర్చించడం జరుగుతుంది. ఈ సమావేశాలకు ఉభయ సభల సభ్యులు హాజరు కావచ్చును. 1960 సంవత్సరంలో యీ సంఘాల సమావేశాలు 127 జరిగాయి.

సమావేశాల మధ్యకాలంలో పార్లమెంటు సభ్యులు దేశంలో వివిధ అభివృద్ధి పథకాలు ఎలా కొనసాగుతున్నవో స్వయంగా తెలుసుకునేందుకు గాను వివిధ ప్రాజెక్టులు అమలు జరుగుచున్న తావులకు వెళ్ళి వస్తూంటారు. 1960లో పార్లమెంటుసభ్యులు జట్టుజట్టుగా మొత్తం దాదాపు 50 ప్రాజెక్టులు సందర్శించి రావడం జరిగింది.

జాతీయ సమైక్యతా సాధన

ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

జాతీయ సమైక్యతను సాధించేందుకు ఆకాశవాణి కొన్ని నిర్దిష్ట చర్యలను తీసుకుందని కేంద్ర సమాచార రేడియో శాఖ ఉపమంత్రి డాక్టర్ బి. వి కేస్కర్ తన అధ్యక్షత క్రింద జరిగిన కేంద్ర కార్యక్రమ సలహా సంఘంలో ప్రసంగిస్తూ తెలియజేశారు. వివిధ ఆకాశవాణి కేంద్రాల నుంచి ప్రసారమయ్యే నాటకాలూ, చర్చలూ, రూపకాలూ, కథలూ, గేయాలూ, తదితర కార్యక్రమాలలో యీ విషయానికి తగు ప్రాధాన్యము పుంజేటట్లు చూడవలసిందని అన్ని కేంద్రాల డైరెక్టరులకు ఉత్తర్వులు జారీచేయడమయిందని కూడా ఆయన చెప్పారు.

ఈ ఉత్తర్వుల వివరాలను ఆకాశవాణి డైరెక్టరు జనరలు, శ్రీ జె సి. మాథుర్ యీ సంఘ సభ్యులకు తెలియజేశారు. ఆరువేలల అనంతరం, వీటిపై ప్రజల అభిప్రాయ మేమిటో తెలియజేయ వలసినదిగా వారిని కోరడమయిందని కూడా చెప్పారు.

ఆకాశవాణి ద్వారా సంగీత శిక్షణకు ఏర్పాట్లు గావించాలన్న ప్రతిపాదనను యీ సంఘం చర్చించి, ఆమోదించింది.

దేశ జనాభాలో 55 శాతం ఆకాశవాణి ప్రసారాలను వినడానికి వీలు కల్పించబడిందనీ, విస్తరణ కార్యక్రమము అమలు జరిగిన అనంతరము ఆ శాతము 74 కు పెరుగుతుందనీ ఆయన అన్నారు.

టాగూరు శత జయంత్యుత్సవ కార్యక్రమాలను గురించి, ఆకాశవాణి రజతోత్సవాలను గురించి కూడా యీ సంఘం పరిశీలన జరిపింది టాగూరు శత జయంత్యుత్సవ సందర్భముగా 212 అంశాలు ప్రసారం చేయబడతాయి.

వివిధ భారతి కార్యక్రమాలను శని, ఆది వారాలలోనూ, సెలవు దినాలలోనూ రోజుకు 10 1/4 గంటలూ, ఇతర రోజులలో రోజుకు 9 గంటలూ ప్రసారము చేస్తున్నారని సంఘ సభ్యులకు తెలియజేశారు.

రేడియో గ్రామీణ గోష్ఠి కార్యక్రమాల ప్రగతి సంతృప్తికరంగా వుందని యీ సంఘ సభ్యులు అంగీకరించారు. దేశములో యిప్పుడు 1852 రేడియో గ్రామీణ గోష్ఠులు ఏర్పడ్డాయని యీ సంఘ సభ్యులకు తెలియజేశారు

వచ్చే జనరల్ ఎన్నికలకు జనసంఘ సన్నాహాలు

శాసన సభలకు 12 వందలు పార్లమెంటుకు 275 మందిని నిలబెడ్తుందట

నాగపూర్, ఏప్రిల్ 16

వచ్చే జనరల్ ఎన్నికలలో వివిధ రాష్ట్రాల శాసనసభలకు 18 వందల అభ్యర్థులను పార్లమెంటుకు 275 మంది అభ్యర్థులకు జనసంఘం నిలబెట్టగలదని భారతీయ జనసంఘ కార్యదర్శి దీనదయాళ్ ఉపాధ్యాయ ఇక్కడ తెలిపాడు.

గత జనరల్ ఎన్నికలలో రాష్ట్రాల శాసనసభలకు 800 మరియు లోకసభకు 290 మంది జనసంఘ అభ్యర్థులు పోటీచేశారు యు పి. లోఈతడవ జనసంఘం ఎక్కువ స్థానాలకు పోటీ చేస్తుంది బహుశః జనసంఘం ఈ రాష్ట్రాలలో 325 మంది అభ్యర్థుల నిలబెట్టవచ్చును. మహారాష్ట్రలో జనసంఘం 175 స్థానాలకు పోటీచేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల సదస్సు

ఏప్రిల్ 21న కేంద్రమంత్రి శ్రీ మనూభాయిషాచే ప్రారంభం

హైద్రాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల పరిషదు సదస్సునకు ఏప్రిల్ 21న కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయి షా జావేరీలాల్ పారంభోత్సవం జరుపుతారు, సదస్సునకు రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతవహిస్తారు,

లఘు పరిశ్రమలకు సంబంధించిన యితర విషయాలతోపాటు ఈసదస్సు ముడిపదార్థముల సేకరణ, అభివృద్ధి సంఘముద్వారా పరపతి సౌకర్యాలు, విక్రయం, పారిశ్రామిక షేడ్‌లు, భారీపరిశ్రమల ఉత్పత్తి దారులతో సహకారం, విద్యుత్తుసరఫరా, ఎగుమతి పరిస్థితి అను విషయాలను గూడ చర్చిస్తుంది.

దేశము నలుమూలల నుండి 500 మంది ప్రతినిధులేకాక కేంద్రవాణిజ్య పరిశ్రమల మరియు సనులు, గృహనిర్మాణము మంత్రిత్వములకు చెందిన పర్యవేక్షణాధికారులు యీ సదస్సులో పాల్గొంటారని తెలియచున్నది. కేంద్ర ఉక్కుగనులు, ఇంధనముల మంత్రి కూడ సదస్సులో ఉపన్యసిస్తారు.

ఈ సందర్భమున యేర్పాటు చేయబడనున్న లఘుపరిశ్రమల ప్రదర్శనకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ (మేయర్) అధ్యక్షులుగ, శ్రీ ఎస్. ఆర్. గుంటి ఉపాధ్యక్షులుగ, శ్రీ టి.జివి.నాయుడు కార్యదర్శిగ, శ్రీ బి. శంకరలాల్ కోశాధికారిగ ఒక ఆహ్వాన సంఘము కూడ యేర్పాటైంది.

త్రివేండ్రంలో పాలశుద్ధి కర్మాగారం

టి. సి. ఎం. సహాయం

త్రివేండ్రం, ఏప్రిల్ 16

కేరళ రాజధాని నగరం తిరువనంతపురంలో పాల ప్రాసెసింగ్ బాటిలింగ్ యంత్ర నిర్మాణం త్వరలో పూర్తి కానున్నది ఇటువంటి సౌకర్యం ఇండియాలో కొన్ని నగరాలలో మాత్రమే ఉంది. ఇప్పుడు వాటిల్లో తిరువనంతపురం ఒకటి అవుతుంది.

ఈ యంత్రం గంటకు 440 గాలన్ల పాలు ప్రాసెస్ చేయగలుగుతుంది. రోజుకు 1200 గాలన్ల పాలు శుద్ధిచేసి సీసాలకు నింపుతుంది.

దీని నిర్మాణపు ఖర్చు 4,50,000 రూపాయలను భారతదేశంలోని అమెరికా సాంకేతిక సంస్థ (టి. సి. ఎం.) పరంగా అమెరికా ప్రభుత్వం భరిస్తున్నది. దీనికి కావలసిన యంత్ర సామగ్రిని డెన్మార్కు నుంచి తెప్పించారు

దీని నిర్మాణం పూర్తయిన తర్వాత త్రివేండ్రం కో-ఆపరేటివ్ మిల్కు సప్లయి యూనియన్‌కి ఇచ్చివేస్తారు. ఈ సంస్థ దీన్ని నిర్వహిస్తుంది.

ఈ సంస్థ తిరువనంతపురం పరిసర ప్రాంతాలలోని పాల సరఫరా ఆసాముల నుండి పాలు ప్రోగు చేసి ఈ యంత్రంలో శుద్ధి చేసి నగరవాసులకు అమ్ముతుంది.

ఈ యంత్రంలోని రిసెప్షన్ ప్లాట్ ఫారంనుంచి పెద్దపెద్ద డబ్బాలలో పాలను కాటా దిగ్గరకీయంత్రమే చేరుస్తుంది. అక్కడ పాలు డబ్బాలలో నుంచి గొట్టాలలోకి దొర్లి, వాటి ద్వారా 1,000 గాలన్లు పట్టే ఒక స్టోరేజి టాంకులోకి చేరతవి ఈ పాలు డబ్బాలలోనుండగానే వేడినీరు, సోడా లైదాగావకంతో శుద్ధి చేయబడి, ఆవిరితో కాచబడిన తరువాత వేడివాయువులో ఆమర్చబడతవి.

తర్వాత ఈ పాలు శుద్ధి యంత్రంలోకి పోయి, ఆ పైన మీగడను వేరు చేసే యంత్రంలోకిపోతవి. శుద్ధి అయిన పాలు బాటిలింగు యంత్రంలోకి పోయి, సీసాలలో నింపబడతవి తర్వాత ఈ సీసాలు అమ్మకానికి లేదా పెద్ద స్టోరేజి రూముకి చేర్చబడతవి పాలనుంచి వేరైన మీగడను మరొక యంత్రంలోకిరప్పించి అక్కడ వెన్నగా తయారవుతుంది. ఆ వెన్న నెయ్యి కాచే యంత్రంలోకి పోతుంది. అక్కడ వెన్న కరిగి నెయ్యి అవుతుంది.

ఈ యంత్రంలో సీసాలు శుభ్రం చేసే ఒక విభాగం ఉన్నది. ఇది గంటకు 2000 సీసాలను కడుగుతుంది. పాలు పితికింది మొదలు, వినియోగదారునకు చేరేవరకూ పరిశుభ్రంగా ఉంచటానికి ఇది తోడ్పడుతుంది.

బొగ్గుగని పనివారికి గృహవసతి

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

లోక్ సభలో శ్రీ టి బి విఠల్ అడిగిన ప్రశ్నకు సమాధానంఇస్తూ, కేంద్ర కార్మిక, ఉపాధికల్పన, ప్రణాళిక శాఖ ఉపమంత్రి శ్రీ ఎల్ ఎస్. మిశ్రా, బొగ్గుగనికార్మికుల సంక్షేమ సంస్థవారి నూతన గృహనిర్మాణపథకాన్ని అనుసరించి (1961 మార్చి 31 వ తేదీతో అంతమయ్యే అర్థ సంవత్సరంలో) 1297 ఇండ్లు కట్టారనీ, మరో 1009 ఇండ్లు నిర్మాణములో వున్నాయనీ చెప్పారు.

టెన్నిస్

ఆస్ట్రేలియా టెన్నిస్ బృందం భారతదేశములో పర్యటించి, టెస్టు పోటీలు ఆడటకుగాను వచ్చింది. అందు మొదటి టెస్టుపోటీ కలకత్తాలో జరగగా అందు 2-2 మ్యాచిలతో "డ్రా" అయింది. మొదటి రోజు పోటీలో శ్రీ రాబర్టుహోవిట్ (ఆస్ట్రేలియా) శ్రీ జె. ముఖర్జీను 6-4; 6 2; 6-2 సెట్లతో ఓడించగా, శ్రీ ఆర్. కృష్ణన్ (భారత్) శ్రీ ఫ్రెడ్ స్టోలే (ఆస్ట్రేలియా)ను 6-2; 4-6; 2-6; 6 8; 6-8 సెట్లతో అతికష్టముపై ఓడించడం జరిగింది. డబుల్స్ పోటీలో ఆస్ట్రేలియా ఆటగాళ్ళు శ్రీయుతులు రాబర్టు హోవెట్, ఫ్రెడ్ స్టోలేలు భారతీయ ఆటగాళ్ళయిన శ్రీయుతులు ఆర్. కృష్ణన్, ప్రేమ్‌జిత్‌లాల్‌లను 8-6; 6-2; 1-6; 6-6 సెట్లతో ఓడించడం జరిగింది. ఆ తరువాత శ్రీ జె. ముఖర్జీ (భారత్) శ్రీ ఫ్రెడ్ స్టోలేను 4-6; 6-8; 7-5; 6-1 సెట్లతో ఓడించారు. శ్రీ కృష్ణన్, శ్రీ రాబర్టు హోవెట్లుల మధ్య ఆట, టైము లేకపోవుటచే మధ్యలో నిలిపివేయడం జరిగింది. అప్పటికి శ్రీ రాబర్టుదే పైచేయి.

రెండవ టెస్టుపోటీ ఢిల్లీలో జరిగినది అందు ఆస్ట్రేలియా జట్టు 3-2 మ్యాచిలతో విజయం గాంచింది మొదటిరోజుపోటీలో శ్రీ బాచ్ హెచిట్ (ఆస్ట్రేలియా) శ్రీ ప్రేమ్‌జిత్‌లాల్ (భారత్)ను 9-7; 6-2; 6-8; 7-5 సెట్లతో అతికష్టంపై గెలవడం జరిగినది. రెండవ పోటీలో శ్రీ కృష్ణన్, శ్రీ కెన్ ఫ్లెచర్ మధ్య జరుగుగా టైములేక మధ్యలోనే నిలిపివేయడం జరిగింది. రెండవరోజు పోటీలో ఆస్ట్రేలియా జంట శ్రీయుతులు బాచ్ హెచిట్, ఫ్రెడ్ స్టోలేలు భారత్ జంట శ్రీయుతులు కృష్ణన్, ప్రేమ్‌జిత్‌లాల్‌లను 6-3; 6-4; 6-2 సెట్లతో సునాయాసంగా ఓడించారు. శ్రీ ఆర్. కృష్ణన్, (భారత్) శ్రీ కెన్ ఫ్లెచర్ (ఆస్ట్రేలియా)ను 1-6; 6-3; 6-3 6-1 సెట్లతో ఓడించారు. మూడవ రోజు పోటీలలో శ్రీ కృష్ణన్ (భారత్) శ్రీ బాచ్ హెచిట్ (ఆస్ట్రేలియా)ను 6-1; 6 1; 5-7; 7-5 సెట్లతో ఓడించగా, శ్రీ ఫ్లెచర్ (ఆస్ట్రేలియా) భారత్ ఆటగాడయిన శ్రీ ప్రేమ్‌జిత్‌లాల్‌ను 7-5; 6-4; 6-1 సెట్లతో ఓడించడం జరిగింది. ఆఖరు మూడవ టెస్టుపోటీ మద్రాసులో రాత్రిపూటజరిగి నేటితో ముగుస్తున్నాయి

బ్యాడ్‌మింటన్

ఢిల్లీలో ప్రారంభమయిన భారత్, థాయ్‌లెండ్ బ్యాడ్మింటన్ (పటిల్) టెస్టుపోటీ రెండవరోజు జరుగలేదు. అచ్చట ఆటస్థలం బాగాలేదని థాయ్‌లెండుజట్టు మేనేజరు ఆక్షేపణ తెలియచేసి, తాము పోటీలనుంచి విరమించినట్లుగా తెలియచేశారు. క్రితం రోజు జరిగిన పోటీలలో థాయ్‌లెండ్ జట్టు ఆటగాళ్ళకు, కొద్దిగా దెబ్బలు తగలడం సంభవించిందట. కొంత మంది బూట్లువిప్పి ఆడారట. అప్పటికి కాళ్లు జారుతువేవున్నవని థాయ్‌లెండు జట్టు మేనేజరు తెలియచేశారు. థాయ్‌లెండ్‌జట్టు ఆక్షేపణలు తెలియచేస్తూ, ఢిల్లీలో వారికి జరుప ప్రయత్నించిన రెండు సన్మాన సభలలో కూడా పాల్గొనలేదు.

పెడనలో జరిగిన బాల్-బాడ్మింటన్ పోటీలలో డబుల్స్, సింగిల్స్ పోటీలలో శ్రీ పిచ్చయ్య (హైదరాబాదు) జట్టు విజయం గాంచింది. డబుల్స్ పోటీలలో శ్రీయుతులు పిచ్చయ్య, ఇక్బాల్ లు శ్రీయుతులు గోవిందన్, ప్రసాద్ (మద్రాసు) లను 29-27; 11 29; 29-8 గేములతో ఓడించారు సింగిల్స్ పోటీలో శ్రీ పిచ్చయ్య జట్టు, మద్రాసుకు చెందిన గోవిందన్ జట్టుకు 29-19; 27-29; 29 19 గేములతో ఓడించారు శ్రీ పిచ్చయ్య జట్టులో శ్రీయుతులు పాషా, హాబీబ్ ఇక్బాల్, మరియూ అప్పారావు కలరు

ఫుట్ బాల్

భారత ఒలింపిక్ ఫుట్-బాల్ జట్టు శిక్షకులయిన శ్రీ యస్. ఏ రహీం (హైదరాబాదు) కాశ్మీరులో ఫుట్ బాల్ ఆటగాళ్ళకు శిక్షణ యిచ్చుటకుగాను ఒప్పుకున్నారు. అచ్చట వారు మూడు మాసములు శిక్షణ కేంద్రం నడుపుతారు

హైదరాబాద్‌లో జరిగిన వోర్లీ ఫుట్-బాల్ అంతిమపోటీలో మొదటి సారి వెహికల్ సర్జీపో, సికింద్రాబాద్ బ్లూస్ పోటీచేయగా 2-1 గోలులతో "డ్రా" అయింది మరల ఆడగా సికింద్రాబాద్ బ్లూస్ జట్టు వెహికల్ సర్జీపోను 8-1 గోలులతో ఓడించడం జరిగింది. అందు బ్లూస్ ఆట గాడయిన శ్రీ యస్. పి రాజేశ్వర్ మూడు గోలులు వగుసగాచేసి (హాట్రిక్) ప్రేక్షకుల మన్ననలను పొందారు.

హైదరాబాదులో జరుగుచున్న మూడవ నైజాం గోల్డుకప్ ఫుట్ బాల్ పోటీలలో హైదరాబాదు పోలీసు జట్టు, రైల్వే రిక్రియేషన్ క్లబ్, సికింద్రాబాదును 8-1 గోలులతో ఓడించింది. ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు, సికింద్రాబాద్ బ్లూస్ జట్టును 5-0 గోలులతో సునాయాసముగా ఓడించింది. హైదరాబాద్ హీరోస్ జట్టు, హైదరాబాదు ఆర్సెనల్స్ జట్టును 2-1 గోలులతో ఓడించింది. సెంట్రల్ పోలీస్‌జట్టు, హైదరాబాదు హీరోస్‌ను 3-0 గోలులతోఓడించింది.

తిరుచూర్ లో జరుగుచున్న చతోలా బంగారుకప్ ఫుట్ బాల్ పోటీలలో స్పిరిటెడ్ యూత్స్, సికింద్రాబాదు బ్లూస్ జట్టును 5-0 గోలులతో ఓడించింది. ఒక పాదాంతిమ పోటీలో సికింద్రాబాదు ఇ.యమ్ ఇ. సెంటర్, హీరోస్ క్లబ్, అంబాలామధ్య రెండు సార్లు ఆడినమా "డ్రా" గానే ముగిసింది. రెండవ పోటీలో రెండు జట్లు ఒక్కొక్క గోలు చేయగలిగినవి.

హాకీ

బొంబాయిలో జరుగుచున్న బంగారు కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత హాకీ సంఘ అధ్యక్షుల జట్టు, బొంబాయికి చెందిన బ్రిటానియన్స్ స్పోర్ట్సు క్లబ్‌ను 2-0 గోలులతో ఓడించి అంతిమ పోటీకి చేరుకున్నది రేపొక పాదాంతిమ పోటీలో సెంట్రల్ రైల్వే జట్టు, కాశాన్ క్లబ్‌ను 2-0 గోలులతో ఓడించింది. మొదటిసారి "డ్రా" కాగా రెండవసారి ఆడడం జరిగింది అర్ధాంతిమ పోటీలు మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్, బెంగుళూరు జట్టు, సెంట్రల్ రైల్వేమధ్య 1-0 గోలులతోఓడించి అంతిమపోటీలో భారత హాకీ సంఘ అధ్యక్షుల జట్టుతో పోటీచేయుటకుగాను అర్హత సంపాదించింది. అంతిమపోటీ రెండుసార్లు జరిగినమా ఏ జట్టూ ఒక గోలుకూడా చేయలేకపోయినవి. భారత అధ్యక్షుల జట్టు పురోగమన శ్రేణిలో విజృంభించి ఆడగా, రెండుపర్యాయములూ యమ్ ఇ.జి గోల్ కీపర్ అయిన శ్రీ జి. కె మోహన్ తన ప్రజ్ఞను ఉపయోగించి వారి దాడులకు కావియ్యలేదు. వారివల్లనే యం. ఇ. జి. తిరిగి ఆడుటకు అవకాశం కలిగింది.

బొంబాయిలో జరుగుచున్న ఆగా ఖాన్ హాకీ పాదాంతిమ పోటీలలో నిరుటి విజేతలయిన పంజాబ్ పోలీస్ జట్టు ఉత్తర రైల్వే జట్టును 1-0 గోలులతోనూ, భారత హాకీ ఫెడరేషన్ అధ్యక్షుల జట్లు కాశాన్ క్లబ్‌ను 4-1 గోలులతోనూ, మద్రాసు ఎలెవెన్ జట్టు, సెంట్రల్ రైల్వే, బొంబాయిలను 2-1 గోలులతోనూ ఓడించినవి

భారత హాకీజట్టు వచ్చేనెల 29 వ తేదీనుంచి న్యూజిలెండులో పర్యటించి మొత్తం 81 పోటీలలో పాల్గొనవున్నది. అందుమూడు టెస్టు పోటీలు ఆడుతుంది.

క్రికెట్

లండన్‌లో ఎన్నికయిన "1961 ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారులు" జాబితాలో భారతీయుడు, మరియూ ఆంధ్రుడు అయిన శ్రీ రామన్ సుబ్బారావు పేరుకూడా కలదు. వారు అయిదుగురను ఎన్నిక చేశారు. మిగిలిన నల్గురులో యార్క్‌షైర్ వాయకులు శ్రీ విక్ విల్సన్, సస్సెక్స్ కు చెందిన ఇ ఆర్. డెక్టర్, దక్షిణాఫ్రికాకు చెందిన శ్రీ యు తులియన్. ఏ. టి అడుకాక్, మరియూ ఆర్. ఏ. మక్లిన్ కలరు.

- [ఏకా]

వివిధ కేంద్రాల్లో జానపద సంగీత పోటీలు

ఆకాశవాణి సమర్పణ కార్యక్రమ కేంద్ర సలహా సంఘం చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

పాశ్చాత్య దేశాలలోవలె సహజ సిద్ధమైన గాయనుబట్టి సంగీత విద్వాంసులను వర్గీకరించే పద్ధతిని భారత దేశంలో కూడా ప్రవేశపెట్టే విషయాన్ని గురించి కేంద్రసంగీత కార్యక్రమ సలహా సంఘం నిన్న ఇక్కడ సమావేశమై చర్చించింది. తగు మార్పులతో ఆ పద్ధతిని అనుసరించడం మంచిదే అని యీ సంఘంలో స్థూలముగా అందరూ అభిప్రాయం వ్యక్తపరిచారు. కేంద్ర సమాచార, రేడియోశాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశంలో సంగీత పాటశాలను జనరంజకంగా చేయడానికి జరిగిన కృషిని ఆకాశవాణి డైరెక్టరు జనరలు వివరించారు. జాతీయ కార్యక్రమంలో ప్రసారం చేసేందుకు ఉత్తమ సంగీత పాటశాలకు కొరత లేకుండా చూసేందుకు దేశములో ప్రతి ప్రాంతమూ ప్రతి సంవత్సర పాదంలో ఒక్కొక్క ప్రత్యేక సంగీత పాటకం సమర్పిస్తుంది.

ఈ సంగీత పాటశా (అకెడెమీ) న్ని "సంగీతశ" అని లేదా "గేయ పాటకం" లేదా "గేయరూపకం" అని అంటే బాగుంటుందని కొందరు సభ్యులు చర్చించారు. ఈ విషయంపై కొంతసేపు ఎంతో ఆసక్తి జనకమైన చర్చ జరిగింది. 1956లో ఆకాశవాణి జాతీయ సంగీత పాటక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇంతవరకూ 80 సంగీత పాటకాలు వివిధ ప్రాంతీయ భాషలలో

అమ్మకమునకు

శ్రీమతి కె. వి. వెంకట రమణమ్మగార్కి పాత మలక్ పేట లోని కుతుబ్ షాహి మసీదు కు అనుకొని యున్నట్టి 600 చ. గ స్థలము 2 ప్లాట్లు నెం. 11 మరియు 20 గలవాటిని అమ్ముటకు నిశ్చయించుకొన్నారు.

కావలసినవారు ఈ దిగువ అడ్రసుతో సంప్రదించగలరు:

డా॥ కె. వెంకటనర్సయ్య, ఎం. డి.

హోమియోపతి ఫిజిషియన్, గురిపేట్, కోలార్ (మైసూర్ స్టేట్

[Bahar]

సెంట్రల్ రైల్వే

టెండర్

వరంగల్ స్టేషన్ లోను, లేక స్టేషనుకు "చిన్న తరహా" వస్తువులు మరియు పార్సిళ్ళు ట్రాఫిక్ బుకింగు కు వసూలుచేయుట ఇచ్చుట సందర్భముగ ఆసిసిలరీ సర్వీసుల పనికొఱకు, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే బొంబాయి, వి. టి. వారు 15-5-1961 మధ్యాహ్నం 15-0 గం॥ అందునట్లు సీల్డుటెండర్లు కోరుచున్నారు.

టెండర్లు పరిశీలించుటకు గల నిర్ణీత టెండరుఫారములు నిబంధనలు మరియు గెలుపొందిన టెండరుదారు ప్రవేశమునకు గల అగ్రిమెంటు ఫారములను డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి 10-5-1961 మధ్యాహ్నం 15-0 గం॥ పెట్టుకుని రు. 2/- చెల్లించి పొందవచ్చును. ఈ పైకం వాపసు యివ్వబడదు.

టెండర్లు 18-5-1961 మధ్యాహ్నం 15-30 గంటలకు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే బొంబాయి వారి కార్యాలయములో తెరువబడును. ఈ సమయమున టెండరుదార్లు గాని లేక వారి ప్రతినిధులు గాని హాజరుకావచ్చును.

మెసర్స్ కల్యాణసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజెంట్

గంజ్-హైదరాబాద్.

ఫోన్ నెం. 4418

హైదరాబాద్, ఏప్రిల్ 14

(క్వింటల్ ధరలు)

వానకరాంబు	57-00 59 50
గర్కలు	51-00 58-00
పాలకుర్కులు	56-00 58.00
24 నంబర్లు	64-00 66-00
బంగారుదీగెలు	67-00 71-00
గుజ్జలు	58.00 60-00
గొల్లెబియ్యం	49-00 50-00
కుసుమబియ్యం	58-00 60-00
దొడ్డబియ్యం	52-50 54-50
చెంబరు బొ॥	55-00 59-00
పాంబర్లు	67-00 71-00
కొత్తపాంబర్లు	62.00 67-00
మాకలు	28-00 40-00
వరంగల్ సాం. పా॥	75-00 75-50
బన్సి గోధుమలు	58-00 56-00
శర్బతి గోధుమలు	52-00 55-00
కుస్మలు	50-00 58-00
కందులు పెద్దవి	45 00 42-50
కందులు చిన్నవి	87.00 89 00
మినుములు	52.00 55-00
సెనగలు	42 00 44-00
తెల్లం బొ॥	24-00 38 00
పెసర బొ॥	52-00 56-00
తె బొన్నలు	86-00 87-00
న బొన్నలు	83-00 84-50
మిరపకాయలు	110-00 150-00
పసుపు	85-00 94 00
ఉల్లిగడ్డ బొ॥	10 0 12-50
చింతపండు బొ॥	65-00 9 -00
నల్ల పులువలు	84-00 85-00
తెల్లనువ్వులు	160-00 172-00
సద్దలు	40-30 40-70
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	50-00 51-00
పెసరపప్పు	80 00 58-00
పెసరపప్పు	78.00 76-00
మినుపపప్పు	72-00 78.00
అముదాలు	65-00 63-00
లంకపిండి	42-00 44-00
ఆలాతిదాన చిన్న	84-00 87-00
యెర్ర నువ్వులు	180-00 184-00
యెర్ర బొబ్బర్లు	
అల్లం	54-00 60-00
యెల్లిగడ్డ	40-00 60-00
పల్కునూనె	21-12
ధనియాలు	88-00 97-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం.4690.

హైదరాబాద్, ఏప్రిల్ 15

బంగారం	142 00
ఆభోక్ చిన్నపులు	142-25
సవర	95-00
వెండి 100 తు.	24-200
డాలర	2-44

4 వ సంయుక్త వారము

లలితకళానికేతన్

భక్త జయదేవ

(తెలుగు)

సాగర్- హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30.

అలంకార్- సికింద్రాబాద్

ఆటలు: 6-15, 9-30.

మరియు రామా- వరంగల్

(Trupix) విజయ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

ఈ సంవత్సరం రాష్ట్రపతిచే బంగారు పతకం పొందిన

ఎల్. బి. ఫిల్మ్స్:

అనూరాధ

ఆంధ్ర ప్రేక్షకే గర్వించదగిన పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్

జమరుద్ మహల్

హైదరాబాద్.

ఆటలు: 1-00, 4-00, 9-30 గం.

(Trupix) —అన్నపూర్ణ విడుదల.

గణనీయమైన సేవచేసిన రైల్వే సిబ్బందికి బహుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దేశంలోని వివిధ ప్రాంతాలలోని రైల్వే సిబ్బందిలో ప్రశంసనీయమైన సేవచేసిన 17 మందికి ఒక్కొక్కరికి ఒక రజత పతకాన్ని, రు. 500 లు విలువగల బహుమతి బాండ్లను రైల్వే మంత్రి శ్రీ జగజీవన్ రామ్ రేపు ఢిల్లీలో బహూకరిస్తారు. ఈ బహుమతి ప్రదానోత్సవం రైల్వేవారోత్సవాల ఆఖరు రోజున జరుగుతున్నది.

బహుమతుల గ్రహీతలలో యీ క్రిందివారున్నారు. పెరంబూరు ఫ్యాక్టరీకి చెందిన ఒక ఫోర్ మన్, ఒక హెడ్ రన్నర్, ఒక మేడ్, ఒక ట్రాఫిక్ లింగు టికెట్ ఎగ్జామినర్, ఒక అసిస్టెంటు కేబిన్ మాస్టర్, ఒక ఇంజన్ డ్రైవరు, ఒక కీమన్, రైల్వేబోర్డుకు చెందిన ఒక ఉద్యోగి. క్రీడాకారులిరువురు. ఈసంవత్సరము జాతీయ హాకీ ఛాంపియన్ షిప్పు పోటీలో గెలుపొందిన భారత రైల్వే హాకీ జట్టుకు శిక్షణ ఇచ్చిన శ్రీకృష్ణన్ లాల్ (సీనియరు వెల్ఫేర్ ఇన్సుపెక్టరు, ఢిల్లీ.) కేంద్రీ రైల్వేలో గుమాస్తా కుమారి స్టెఫిన్ డిసాజా.

ప్రమాదాల నివారణకు రాకపోకల ఏర్పాట్లు

నగర పోలీసు కమీషనరు ఉత్తర్వులు

హైదరాబాదు, ఏప్రిల్ 16

రాకపోకలను క్రమబద్ధంచేసి రోడ్డు ప్రమాదాలను నివారించే నిమిత్తం దిగువ తెలిపిన రోడ్లపై వెళుతున్న మోటారు కార్లు ముందువడుస్తున్న కార్లను దాటివేసి పోవడాన్ని నిషేధిస్తూ హైదరాబాదు పోలీసు కమీషనరు ఉత్తర్వు జారీచేశారు. యీ ఉత్తర్వు 1961 మే 1వ తేదీనుంచి అమల్లోనికి వస్తుంది

1. మోజంజాహీ మార్కెట్ క్రాస్ రోడ్డు వద్దనుంచి సిద్ధిఅంబర్ బజార్, అఫ్జల్ గంజ్, నయాపూల్, దివాన్ దేవిడీ మీదుగా మదీనా బిల్డింగు వెళ్ళేరోడ్డు

2. అఫ్జల్ గంజ్ టాక్సీ స్టాండు ట్రాఫిక్ ఐలండ్ వద్దనుంచి గౌలిగూడ, సుల్తాన్ బజారు, బడీచావడీ మీదుగా లింగంపల్లి క్రాస్ రోడ్స్‌కు వెళ్ళే రోడ్డు

3. తాజ్ ఐస్ క్రీమ్ ఐలండు వద్ద నుంచి దర్గాయాసుఫియా మీదుగా బజార్ ఘాట్ వెళ్ళే రోడ్డు

4. తాజ్ ఐస్‌క్రీమ్ ఐలాండు వద్ద నుంచి రాయల్ హోటలు మీదుగా పబ్లిక్ గార్డెన్స్ మొదటి గేటు వద్దకు వెళ్ళే రోడ్డు.

5. రహీంఖాన్ ట్రాఫిక్ ఐలండు వద్ద నుంచి రిజెన్సీ బోర్డు మార్గంగా ఆబిడ్స్ క్రాస్ రోడ్స్ వరకు వెళ్ళే రోడ్డు.

6. ఆబిడ్సు క్రాస్ రోడ్సు నుంచి గ్రామర్ స్కూలు, గన్‌ఫౌండ్రీ మీదుగా ఫతేమైదాన్ "టి" జంక్షన్ వెళ్ళే రోడ్డు.

7. చాదర్ఘాట్‌పూల్, ముస్లిమ్ జంగ్‌పూల్, పురానాపూల్

8. చారుస్సలామ్ నుంచి కట్టెల మండి, మార్గంగా గోషామహాల్ "టి" జంక్షన్ వెళ్ళే రోడ్డు

9. సికింద్రాబాదు మహాత్మాగాంధీ రోడ్డు పైన రాణిగంజ్ "టి" జంక్షన్ నుంచి మహాత్మాగాంధీ విగ్రహం వరకు.

10. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ నుంచి ఐ. జి. పి. కార్యాలయం సైఫాబాద్ మార్గంగా నిజాంక్లబ్ "టి" జంక్షనుకు వెళ్ళే రోడ్డు.

11. ఎ జి. ఆఫీసు "టి" జంక్షన్ నుంచి సైఫాబాదు "టి" జంక్షన్ వరకు.

12. హిస్సామ్‌గంజ్ మార్కెటు క్రాస్ రోడ్సు నుంచి సికింద్రాబాదు, గాంధీ ఆసుపత్రి వరకు.

13. సెయింటు మేరీస్ రోడ్డుపై సికింద్రాబాదు రైలు స్టేషను నుంచి గడియారం స్తంభంవరకు

రాకపోకలను క్రమబద్ధం చేసి రోడ్డు ప్రమాదాలను నివారించే నిమిత్తం దిగువ పేర్కొన్న రోడ్డులపై అన్ని విధములైన మోటారు శకటాలను వెనుక వైపునకు మళ్ళించడాన్ని నిషేధిస్తూ హైదరాబాదు పోలీసు కమీషనరు ఉత్తర్వుల జారీచేశారు. ఈ ఉత్తర్వు కూడా మే 1 వ తేదీ నుంచి అమల్లోనికి వస్తుంది.

1. ఆబిడ్ క్రాస్ రోడ్సు వద్దనుంచి గ్రామర్ స్కూల్ వరకు.

2. నయాపూల్, పురానాపూల్, చాదర్ఘాటుపూల్, ముస్లిమ్‌జంగ్ పూల్.

3. హిస్సామ్‌గంజ్ క్రాస్‌రోడ్సు వద్ద నుంచి సికింద్రాబాదు గాంధీ ఆసుపత్రి క్రాస్ రోడ్సు వరకు.

ఈ రోడ్డులపై మోటారు కార్లను వెనుకవైపునకు మళ్ళించదలిచిన వారు తమ కార్లను అక్కడికక్కడే మళ్ళించకుండా అక్కడికి సమీపంలోనున్న ట్రాఫిక్ ఐలండు వరకు వెళ్ళి అక్కడ తాము మలుపుకోవలెను.

బాల పక్షవాతమునకు లక్ష డోసుల ఔషధం

మాస్కోనుండి భారత దేశానికి రవాణా

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్నిప్రాంతాలలో వ్యాపించిన బాలపక్షవాత రోగమును అరికట్టుటకు మాస్కో నుండి భారతదేశమునకు ఒక లక్ష డోసుల ఔషధము పంపబడుతున్నది. ఈమందు డోసు 8 నయా పైసల ఖరీదు చేస్తుందట. ఇంజక్షనుఖరీదు రు. 6.50. రవాణాలో ఔషధశక్తి తీసిపోకుండా తగుజాగ్రత్త తీసుకోబడింది.

ఔషధమును గ్రామ ప్రాంతాలకు తీసుకవెళ్ళుటకు, అచట జాగ్రత్త పరచుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడుచున్నవని వైద్యశాఖాధికారి ఒకరు అన్నారు.

ఔషధము పిల్లలకు మూడుపర్యాయాలు నోటి ద్వారా యివ్వాలి. మొదటిడోసు యిచ్చిన 4 వారాలకు రెండవడోసు ఆతరువాత 6 వారాలకు మూడవడోసు యివ్వాల్సి ఉంటుంది. పిల్లలకు త్రాపుటకు ముందు ఔషధాన్ని గ్లూకోస్‌లో కలుపాలి. బాలపక్షవాతపు ఇంజక్షనులు తీసుకున్నవారు కూడ ఈ ఔషధాన్ని సేవించవచ్చు.

శివాజీసంస్మరణార్థం ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

శివాజీసంస్మరణార్థం అచ్చువేయబడిన ప్రత్యేక తపాలా బిళ్ళల అమ్మకాన్ని శివాజీ జన్మస్థలమైన శివనేరీ వద్ద ఏప్రిల్ 17 వ తేదీన ప్రారంభిస్తారు.

కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖలో స్టేట్ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ మహారాష్ట్ర విద్యామంత్రి శ్రీ డి. ఎస్. దేశాయికి మొదటి తపాలాబిళ్ళను అమ్ముతారు. ఇది 15 నయాపైసలు తపాలా బిళ్ళ. శివనేరీవద్దను, దేశంలోని 14 తపాలా బిళ్ళల కేంద్రాలలోను తొలి నాటి ప్రత్యేక తపాలా ముద్రలు వేయబడతాయి.

5 నయాపైసలు విలువగల తొలి నాటి కవర్లు కూడా జారీ చేయబడుతున్నాయి

రవాణా వాహనాల పరిణామం

శాశ్వత పద్ధతిలో లండన్‌లో ప్రదర్శనశాల ఏర్పాటు

లండన్, ఏప్రిల్ 16

ప్రపంచంలో మొదటి రైలుఇంజన్ యునైటెడ్ కింగుడమ్‌లోనే తయారయినది. మొదటిరైలుమార్గంయునైటెడ్ కింగుడమ్‌లోనే పని చేసినది. రవాణా వాహనాల పరిణామ చరిత్రను వివరించే ప్రదర్శనను శాశ్వత పద్ధతిలో బ్రిటిష్ రవాణాసంస్థ ఏర్పాటు చేస్తున్నది.

ప్రదర్శనశాలలో రెండు విభాగాలుంటవి. మొదటి విభాగంలో బ్రిటనులో రైలు ప్రయాణ సౌకర్యాలను వివరించే బొమ్మలూ, నమూనాలూ ఉంటవి. మొదటి రైలు ఇంజనును బ్రిటిష్ ఇంజనీరు జార్జిస్టీఫెన్సన్ నిర్మించారు. మొదటి రైలుమార్గము 1825 లో ఉత్తర ఇంగ్లండులో స్టాక్‌టన్ నుంచి డార్లింగ్టన్‌కు నిర్మాణమైనది. ఆ మార్గములో రైలునడిచిన పద్ధతిని వివరించే నమూనాలను కూడా ప్రదర్శనశాలలో చూపిస్తారు.

కాలవలూ, నదులలో ప్రయాణానికి ఉపయోగపడుతూ వచ్చిన వాహనాల నమూనాలను కూడా చూపిస్తున్నారు.

ఇటువంటి పదర్శనశాలల్లో యిదిమొదటిది. ప్రదేశాలవారు ఈ ప్రదర్శన శాలలను చూడడానికి వస్తారనుకుంటున్నారు.

విద్యుచ్ఛక్తితో వాటంతటఅవి పనిచేసే ఫిలిమ్‌ల ప్రదర్శన కూడా ఉంటుంది. ప్రయాణసాధనాల చరిత్ర ప్రారంభంలోని సంగతి సందర్భాలను ఈ ప్రదర్శనశాల మాత్రమే విశదం చేయగలదు.

విమాన ప్రమాదాల నిరోధానికి రాడార్ కంట్రోల్ పద్ధతి

లండన్, ఏప్రిల్ 16

25 వేల అడుగులకంటే ఎక్కువ ఎత్తున ప్రయాణం చేసే విమానాలు ఒకదానికొకటి ఢీకొనే ప్రమాదాలను నివారించేందుకు రాడార్ కంట్రోల్ పద్ధతిని యునైటెడ్ కింగుడమ్‌లో ప్రవేశపెట్టారు. పూర్తిగా యీపద్ధతి అమలులోకి వస్తే బ్రిటన్ బాధ్యత వహించే గగన మార్గాలలో ఎక్కడా విమానాలు ఒక దానితో మరొకటి ఢీకొనే ప్రమాదం ఉండదు.

1958 వరకూ ఇంతఎత్తున సైనిక విమానాలు జెట్ విమానాలు మాత్రమే ఎగిరే వీలుఉండేది. అటుతర్వాత జెట్ విమానాలు మామూలు ప్రయాణాలలో కూడా వాడుకలోకి రానడముతో ఇటువంటి అదుపు అవసరమైనది.

25 వేల అడుగుల కంటే ఎక్కువ ఎత్తున ప్రయాణం చేసే విమానాలకు భద్రత ఇచ్చేందుకు యునైటెడ్ కింగుడమ్ తాలూకు గగనతలాన్ని మూడు రకాలుగా విభజించారు. వాటిలో విమానమార్గాలు ఉంటవి. సాధ్యమైనంత వరకూ ఒక దానితో మరొక విమానం ఢీకొనకుండా చూడడమే యీ యేర్పాటు ఉద్దేశము.

ఇటువంటివి అయిదు కేంద్రాలను ఏర్పాటుచేస్తారు. ఉత్తర ఇంగ్లండులోని కిలార్డు పాయింటు, ఫ్లైమర్‌లోని హాక్ గ్రీన్, హాంప్‌షైర్‌లోని సోస్లీలో మూడు కేంద్రాలు ఇప్పుడు పని చేస్తున్నవి. త్వరలో ఇంకా రెండు కేంద్రములను ఏర్పాటుజేస్తారు.



హైదరాబాదు-ఎ

మంగళవారం, ఏప్రిల్ 13

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని (విజయవాడనుండి రిలే), 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సి. హెచ్. భీమశంకర్ రావు: ఖయాల్ దేవగంధార్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఆలీడ్ హుస్సేన్ ముస్లీ, 1-15 సుబద్ధ సంగీత్, 1-30 వార్తా గోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 బృందగానం, 2-10 ఉ-వా, 2 20 హైదరాబాద్ రిలవలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ లోకలు, 7-00 తె-వా, 7-15 మరాటీ లోకలు, 7-30 సాహిత్య నందిని, 7-45 లోకల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 ప్రసంగము (ఉర్దూ), 8-00 లోకలు కోరిన పాటలు, 8-30 సి. హెచ్. భీమశంకర రావు: ఖయాల్ మాల్వా, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రవిశంకర్ సితార్, 9 45 ఆలీడ్ హుస్సేన్ ముస్లీ: ఘజల్, 10-00 సి హెచ్. భీమశంకరరావు: ఖయాల్ రామ్‌దాసి మల్హార్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హాయిదాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

50.66 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాగీశ్వరి నారాయణ్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 భక్తిగీతాలు, 8 00 హైదరాబాదు ఎ వలె, 9-15 వాగీశ్వరీనారాయణ్, 9-30 భక్తరామదాస్ హరికథా కాలక్షేపం ముట్నూరి యజ్ఞనారాయణశర్మ భాగవతర్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఎస్. కనకం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమము, 1-30 టి. ఎస్. రాజరత్నంపిళ్ళై: నాదస్వరం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6 00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని (హైదరాబాదు నుండి రిలే), 7-45 లొమ్మరిల్లు పాటలు, 8-00 ఎస్. కనకం, 8-30 కల్పలత-లోకలుకోరిన పాటలు, 9-00 ఆం-వా, 9-15 పునశ్చరణ, 9-30 హరికథ (హైదరాబాద్ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

నాగిరెడ్డిపేట గ్రామంలో బెలూన్ పతనం

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 16

తాతా యిన్‌స్టిట్యూట్‌కు చెందిన బెలూన్ ఒకటి మొన్న మధ్యాహ్నము నాగిరెడ్డిపేట గ్రామం సమీపములోని ఒక చెరుకు తోటలో పైనుంచి పడిపోయింది ఇదిఆకాశంనుంచి క్రిందిపడే సమయంలో ఒక విమానం కూడా వెంట వచ్చింది. బెలూన్ భూమిమీద పడ్డ తర్వాత దానిని అనుసరించివచ్చిన విమానం తిరిగి వెళ్ళిపోయింది.

స్థానిక ప్రముఖులు శ్రీ యం. విఠల్ గుప్తా బెలూన్ పడ్డచోటుకు వెళ్ళి దానిమీద వ్రాయబడ్డ చిరునామాను గుర్తించి అధికారులకు తెలియచేశారు తర్వాత అధికార్లు ఒక వ్యాను లో బెలూన్‌ను దానికి చెందిన సామగ్రిని హైదరాబాదుకు పంపటం జరిగింది.

భూమిమీద పడ్డ యీ బెలూన్‌ను చూడటానికి విశేషంగా జనం చెరుకు తోటలో ప్రవేశించిన కారణాన తోట అంతా వారితొక్కిడివల్ల చెడిపోయిందని, దానివల్ల ఆ రైతు నష్టమునకు గురి అయినాడని తెలుస్తున్నది.

(మా. వి.)

సర్ సిల్క్ లిమిటెడ్

రిజిష్టర్డ్ కార్యాలయం: "అలీవిల్లా" 6-3-655, సోమాజిగూడ.

హైదరాబాద్ ఆం. ప్ర. తే: 17-3-1961.

ప్రకటన

దిగువ వ్యవహారముల చర్చించుటకు గాను సర్ సిల్క్ లిమిటెడ్ యొక్క 13వ వార్షిక సర్వసభ్య సమావేశమును కంపెనీ రిజిష్టర్డ్ కార్యాలయము "అలీవిల్లా" 6-3-655, సోమాజిగూడ, హైదరాబాద్‌నందు 11-5-1961 గురువారం సా॥ 4-0 గం. జరుపబడునని ఇందు మూలమున తెలియ జేయడమైనది.

(1) డైరెక్టర్ల రిపోర్టు అంగీకరించి పరిశీలించుట మరియు 30-9-1960 అంతమయిన తణిఖీ లెక్కల ప్రవేశపెట్టుట

(2) అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 122 ఆర్టికల్ ప్రకారము రిటైరగుచున్న శ్రీ కమల్ నయన్ బాజాజ్, శ్రీ సి ఎస్. క్యాబ్లి, శ్రీ నౌషేర్ ఎస్. చెన్నాయిల స్థానే డైరెక్టర్ల నియామకం మరియు వీరు తిరిగి నియామకమునకు అర్హులు.

శ్రీ నౌషేర్ ఎస్. చెన్నాయిగారు 67 సంవత్సరములు నిండియున్నందున కంపెనీవారు ఒక వాటాదారునుండి ప్రత్యేక నోటీసు పొంది యున్నందున మరియు యీ ప్రత్యేక నోటీసును దిగువ ప్రత్యేక తీర్మానములో వాటాదార్ల అనుమతి పొంది తిరిగి శ్రీ నౌషేర్ ఎస్. చెన్నాయిని కంపెనీ డైరెక్టర్ గా నియమించుట

"శ్రీ నౌషేర్ ఎస్. చెన్నాయిగారు 67 సంవత్సరములు నిండియున్నప్పటికి కంపెనీ డైరెక్టర్‌గా నియమించబడి యున్నారు. మరియు 1956 కంపెనీల చట్టపు 280 సెక్షన్ ప్రకారము నియమితమైన వయఃపరిమితి వీరికి వర్తించదని ఇందుమూలమున ప్రత్యేకముగా తీర్మానించనైనది.

(3) ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు ఆడిటర్ల నియమించి వారికి ప్రతిఫలము నిర్ణయించుట.

ప్రస్తుతము కంపెనీ ఆడిటర్లయిన మెసర్స్ ఎస్. బి. బిల్ మోరియా అండ్ కంపెనీ, ఛార్టర్డ్ అకౌంటెంట్స్ రిటైరగుచున్నారు మరియు తిరిగి నియామకమునకు వీరు అర్హులు.

ప్రత్యేక వ్యవహారములు

(4) కంపెనీ డైరెక్టర్‌గా శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నియామకము గురించి పరిశీలించుట.

కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క 114 ఆర్టికల్ ప్రకారము శ్రీ కె. విజయభాస్కర రెడ్డిని అడిషనల్ డైరెక్టర్‌గా కంపెనీ డైరెక్టర్ల బోర్డు నియమించినది. కంపెనీల చట్టము 260 సెక్షన్ ప్రకారము మరియు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ యొక్క పైన పేర్కొనబడిన ఆర్టికల్ ననుసరించి శ్రీ రెడ్డిగారి నియామకము వార్షిక సర్వసభ్య సమావేశపు తేదీ వరకు వుండును. వార్షిక సర్వసభ్య సమావేశములో శ్రీ కె. విజయభాస్కరరెడ్డి గారిని కంపెనీ డైరెక్టర్‌గా నియమించుట ప్రతిపాదింప దలచినట్లు కంపెనీ సభ్యునినుండి ఒక నోటీసు వచ్చి యున్నది.

బోర్డులో శ్రీ కె. విజయభాస్కర రెడ్డిగారిని నియమించుట కంపెనీ లాభమునకనియు మరియు వారి అమూల్యమైన సలహా సహకారము పొందగోరవచ్చునని యు తెల్పనైనది. కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ కాపీని కంపెనీ రిజిష్టర్డ్ కార్యాలయములో పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

(5) దిగువ నుదాహరించిన ప్రత్యేక తీర్మానములను పరిశీలించి అవసరమయ్యే యెడల పూర్తిచేసి లేక యథాప్రకారముగా ఆమోదించుట.

(I) ఇందుమూలమున అంగీకరించబడినట్టి దానిపై వైర్మన్‌గుర్తించుటకు చేర్పాలు చేయబడి సమావేశములో వుంచబడిన కంట్రాక్టు ముసాయిదాలోగల నిబంధనలు షరతులపైన కంపెనీకి లేక కంపెనీ ద్వారా ఏ వస్తువులైన అమ్ముట, కొనుట, సప్లయి చేయుటకు 30-7-1961 నుండి అమలు జరుపబడునట్టి దానికి ఈ కంపెనీ మేనేజింగ్ ఏజంట్లయొక్క అసోసియేట్లయిన ఓరియంట్ పేపర్ మిల్స్‌లో కంట్రాక్టు నిర్వహణ ఒప్పందమునకు కంపెనీ తరపున డైరెక్టర్ల అధికారము పొందియున్నారని ఇందుమూలమున తీర్మానించనైనది.

(II) ఇందుమూలమున అంగీకరించబడినట్టి దానిపై వైర్మన్ చేగుర్తించుట చేర్పాలు చేయబడి సమావేశములో వుంచబడిన కంట్రాక్టు ముసాయిదాలోగల నిబంధనలు షరతులపైన కంపెనీకి లేక కంపెనీ ద్వారా మేనేజింగ్ ఏజంట్లకు సంబంధించినవి కాక ఇతర ఏ విధమైన సర్వీసులు లేక సప్లయిల కొరకు 30-7-1961 నుండి మరో 5 సంవత్సరముల కాలమునకు ఈ కంపెనీ మేనేజింగ్ ఏజంట్ అసోసియేట్లుఅయిన ఓరియంట్ పేపర్ మిల్స్ లిమిటెడ్‌తో కంట్రాక్టు నిర్వహణ ఒప్పందమునకు కంపెనీ తరపున డైరెక్టర్ల ఆమోదమును కేంద్ర ప్రభుత్వామోదమునుబట్టి వుండునని తీర్మానించనైనది పైన పేర్కొనబడిన ప్రకారము కేంద్ర ప్రభుత్వముచేయు మంజూరీవల్ల ఏవయిన సవరణలు కోరబడిన లేక నిబంధనలు ఆదేశించిన యెడల అట్టి మార్పులతో డైరెక్టర్లు మరియు ఓరియంట్ పేపర్ మిల్స్ మధ్యన అంగీకరించబడిన ప్రకారము అవసరమయిన మార్పులనుబట్టి కంపెనీ తరపున పేర్కొనబడిన కంట్రాక్టు నిర్వహణకు డైరెక్టర్లు అధికారము కలిగి యున్నారని ఇందుమూలమున తెలుపనైనది.

(III) నిబంధనల ప్రకారము ప్రస్తుతము కొనదలచినడైస్‌ను కంపెనీ మేనేజింగ్ ఏజంట్లయిన మెసర్స్ విల్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారి అసోసియేట్స్, అహమదాబాద్, న్యూ స్వదేశీమిల్స్ వారికుండి కంపెనీవే భాయపరచి/అంగీకరించిన ప్రకారము కొనవలెనని తీర్మానించనైనది.

(ఎ) కంపెనీకిచేసే ధరలు లేక ఛార్జీ మొత్తము సప్లయిచేయు సమయమునకు మార్కెట్‌లోవున్న రేట్ల ప్రకారము వుండవలెను.

(బి) కొన్నట్టి వస్తువుల పైకము సప్లయిచేసిన తేదీ లేక వస్తువుల అమ్మిన తేదీనుండి ఒక మాసములోపు చెల్లించవచ్చును.

(IV) నిబంధనల ప్రకారము ప్రస్తుతము కొనదలచిన ప్లేవుడ్ పెట్టెలు కంపెనీ మేనేజింగ్ ఏజంట్లయిన మెసర్స్ విల్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారి అసోసియేట్ గావుండబడే జయశ్రీ టి & ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క ప్రొప్రయిటరీ సంస్థ అయిన మెసర్స్ వుడ్ క్రాఫ్ట్స్ అస్సాంవారినుండి కొనుటకు ఇందుమూలమున కంపెనీ తీర్మానించినది.

(ఎ) కంపెనీచేసే ధరలు లేక ఛార్జీ మొత్తము సప్లయిచేయు సమయమునకు మార్కెట్‌లో వున్న రేట్ల ప్రకారము వుండవలెను.

(బి) కొన్నట్టి వస్తువుల పైకము సప్లయిచేసిన తేదీ లేక వస్తువుల అమ్మిన తేదీనుండి ఒక మాసములోపు చెల్లించవచ్చును.

(V) 31-3-1958 న వాటాదార్లచే ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానంవల్ల ఆమోదించిన ప్రకారం 1958 నుండి కంపెనీకి సర్వీసు చేయుచుండి కంపెనీ మేనేజింగ్ ఏజంట్లకు అసోసియేట్ గావున్న శ్రీ కె. పి. సంఘి జనరల్ సెక్రెటరీ కంపెనీ డైరెక్టర్లచే మంజూరీచేయబడునట్టి ప్రావిడెంట్ ఫండ్, బోనస్, అదనపు అలవెన్సులు, ఇతర సౌకర్యములతో ప్రస్తుతము గల నెల వేతనము రు 1,500/- పైన కేంద్ర ప్రభుత్వామోదమును బట్టి కంపెనికి వీరి సేవల కొనసాగింప బడునని ఇందుమూలమున ఆమోదించబడినది.

కంపెనీ వాటా పుస్తకము 1961 మే 1 వ తేదీనుండి 16 వ తేదీ వరకు రెండు రోజులు కలిసి మూసియుంచబడును.

బోర్డు అనుమతిన

ది సర్‌సిల్క్ లిమిటెడ్ తరపున.

పి. ఎల్. భడారి

కార్యదర్శ

ఉబ్బసం, రక్తపుపోటు జబ్బులకు గరళప్రయోగం

రష్యాలో పరిశోధనలు, ప్రయోగాలు

మాస్కో, ఏప్రిల్ 16

ఉష్ణ దేశాలలో వేలాదిప్రజల మరణానికి కారణమవుతున్న పామువిషం చికిత్సకు కూడా ఉపయోగపడునుందని తెలిసి రష్యకు ఆశ్చర్యముగా వైద్యశాస్త్రీకరణలో భారతదేశం ఈస్టు ఫ్రానాలలాంటి దేశాలలో పాముమిషం [illegible] ఉపయోగింపబడుతూ ఉండేది. ఆనాటికాలంలో పాముమిషం గరళం- యొక్క గుణాలను గురించి తెలుసుకోటానికి విస్తృతముగా పరిశోధనలు జరిగాయి. రసాయనిక శాస్త్రం, జీవశాస్త్రం, వైద్యశాస్త్రాలలో [illegible] పరిశోధనలు జరిగాయి. [illegible] యోగించ [illegible]

[illegible] దేశంలో పాముల నుండి యీ [illegible] 1935 లో [illegible] ప్రారంభమయింది. ఇప్పుడు తలిక్, [illegible] కూడా గరళం సేకరిస్తున్నారు. పాముల నుండి [illegible] యీ విధంగా సేకరిస్తారు: శాస్త్రవేత్తలు, మన్యస్త్రీలు కలిసి పాము తలను పట్టుకుంటారు. అలా పట్టుకొన్న తరువాత చూపుడు వేళ్ళతో పాముతలను ఒక చిన్న గ్లాసులోకి నొక్కి గ్లాసుపొరను అడ్డుపరిచేటట్లు చేస్తారు. అప్పుడు పాము విషం గ్లాసులోకి పడుతుంది. ఆవిషం కాల్షియం క్లోరైడ్‌తో ఉన్న గాలి లోపలికి చొరకుండా చేయబడిన ఒకపాత్రలో ఆరబెట్టబడుతుంది. ఈవిధంగా వృత్తి 4.5 గ్రాముల ద్రవరూపపు విషం నుండి ఒకగ్రాము యెండిన గరళం లభిస్తుంది గరళాన్ని పాముల నుండి 20-30 గోజుల కొకసారి తీయవచ్చును.

గరళం చాలా విలువయినది. ఒక్క గ్రాము గరళాన్ని తయారు చేయటానికి 50 కి పైగా సర్పాలను ఉపయోగించవలసి వస్తుంది. కొక్కెపాము ఖరీదు 45 రూబుళ్ళు ఉంటుంది. అంతేగాక ఆ పాములను పెంచడానికి చాలా డబ్బు ఖర్చు అవుతుంది. నాగుపాములు, గుర్జాపాములు యిందుకు యెక్కువగా ఉపయోగింపబడుతాయి వాటి దవడలలో తీవ్రమయిన విషము యెక్కువ మొత్తంలో ఉంటుంది.

గరళం పాముకాటు మందు, ఇతర మందులు తయారుచేయటానికి విరివిగా ఉపయోగింపబడుతున్నది. ఉదాహరణకు కాన్సర్‌కంటుకు చెందిన ప్రొఫెసర్ ఎ.ఎస్. మెలిక్- కరమ్యన్ కోబ్రా టాక్సిన్ అనే ఔషధమందును తయారు చేశారు. అది ఉబ్బస, నరాల జబ్బులు, రక్తపుపోటు జబ్బులు మొదలయిన వాటికి బాగా ఉపయోగపడుతుంది.

స్టాలినాబాదుకు చెందిన ప్రొఫెసర్ వై. కోల్స్, అసిస్టెంటు ప్రొఫెసర్ జడ్. బర్కగన్‌లు కలిసి చెవి, స్వరనాళం ఆపరేషన్‌ల సమయంలో రక్తస్రావం లేకుండా చేయడానికి గుర్జాపాము విషాన్ని ఉపయోగించే ఒక పద్ధతిని రూపొందించారు. కీళ్లవాతం, కటివాతం, రక్తనాళాల జబ్బులు మొదలయిన వాటికి కూడా గరళంతో తయారుచేయబడిన మందులు ఉపయోగింపబడుతున్నాయి. గోర్కీ నగరానికి చెందిన ఐ. బోల్షెవా. ఎస్. కొన్యుఖోవా అనేయిద్దరు పరిశోధకరాండ్రు రక్తం గడ్డకట్టినప్పుడు అది యెంతవరకు గడ్డకట్టిందో తెలుసుకోడానికి గుర్జాపామువిషాన్ని ఉపయోగించే ఒక పద్ధతిని కనిపెట్టారు. తల్లిన్‌లో యిప్పుడు విట్రాటాక్సు అనే ఒక మందును తయారు చేస్తున్నారు.

రసాయనిక, జీవశాస్త్రాలలోకూడ యిటీవల గరళం విస్తారముగా ఉపయోగింపబడుతున్నది.

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్య ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం బయలుదేరి మేడూరు వెళ్లారు. ఆ మర్నాడు అక్కడినుంచి చేబ్రోలు (సర్వోదయపురం) వెళ్ళుతారు.

విద్యాశాఖా మంత్రి శ్రీఎస్.ఎ.పి. పట్టాభిరామారావు ఈనెల 16 వతేదీ ఉదయం విజయవాడవెళుకుని అచ్చటి నుంచి మేడూరు వెళ్ళుతారు. తరువాత జిన్నూరు, లంకలకోడేరు, పాలకొల్లు, సర్వోదయ పురంలకు వెళ్ళుతారు. 19 వ తేదీ ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

ధర్మాదాయాలు, సహకారశాఖల మంత్రి శ్రీకల్లూరి చంద్రమౌళి ఏప్రిల్ 23 వ తేదీ సాయంత్రము బయలుదేరి రాజమండ్రివెళ్ళి అచ్చటి నుంచి అన్నవరం వెళ్లుతారు. తరువాత నాగారం, భద్రాచలం, బోడవరం, తుక్కిలెర్యులలో కూడా పర్యటించి 30 వ తేదీ ఉదయం హైదరాబాదుకు చేరుకుంటారు

రాష్ట్రసాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతిమాసుమాబేగంఈనెల 24 వతేదీ ఉదయం బొంబాయినుంచి నగరానికి తిరిగి వస్తారు.

రాష్ట్రపబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఈనెల 16వ తేదీ సాయంత్రము బయలుదేరి నిడుబ్రోలు వెళ్ళారు. తరువాత తూర్పుపిప్పర్రు, పాలకొల్లు న్నారు, లంకలకోడేరు, ఉంగుటూరులలో పర్యటిస్తారు

క్యూబానగరాలపైగుర్తుతెలియని విమానాలదాడి

బాంబులవర్షఫలితముగా 7 గురి మృతి, 49 మందికి గాయాలు

హవానా, ఏప్రిల్ 16

హవానా సమీప విమాన కేంద్రంలోని ఆయుధాగారంపై నిన్న గుర్తుతెలియని మూడు విమానాలు బాంబులు వేయటంతో నగరమంతా నిన్న సంచలనం చెలరేగింది- సాంటియాగోడి క్యూబా నగరముపైకూడ అట్టిదాడియే జరిగినదని యిచటికి సమాచారమందింది

ఈ రెండు ప్రదేశాలలో బాంబు ప్రయోగాలకు గురియై 7 గురు చనిపోయారని 49 మంది గాయపడినారని క్యూబాప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించింది.

చనిపోయిన వారందరు హవానా స్థావరంలో నున్నవారే గాయపడిన వారిలో 5 గురు సైనికాధికారులు 28 గురు సైన్యములో చేర్చుకోబడిన వారు వున్నారట

స్పాన్ ఆంటోనియోలోనిఫలితాలు మాత్రం ఏమిటో వెల్లడించబడలేదు.

పశ్చిమ క్యూబాలోని లిబర్డాడ్ విమాన కేంద్రాన్ని నిన్న క్యూబా ప్రధాని డా॥ ఫిడెల్ కాస్ట్రో సందర్శించారు ఈ స్థావరంపై నిన్న ఉదయం బాంబులు వేయబడినవి ఆ తర్వాత ఆయన స్పాన్ ఆంటోనియోను కూడ దర్శించాడు.

హవానా నగరానికి 8 మైళ్ళ మేరలోగల విమాన స్థావరంలో బాంబుల ప్రయోగం జరిగిన గంటతర్వాత కూడ పేలుడులు జరుగుతూనే యుండినవట.

బాంబులదాడికి గురియైన విమాన కేంద్రమునకు అంబులెన్సు వ్యాన్లు తరలించినపుడు నగర వీధులలో ప్రజలు మాయమయ్యారు. అంతా సాయుధ సైనికులు, పోలీస్ వ్యాన్లు మాత్రమే అగుపించినట్లు తెలిసింది.

దాడి జరిపిన యీ మూడు విమానాలలో ఒకటి అమెరికానిర్మిత బి.26 అని గుర్తింపబడింది దానిపై మషీన్ గన్, విమాన విధ్వంసక ఆయుధాలు ప్రయోగించబడగా అది ప్లాజా సిలికాలోని ప్రభుత్వ భవనాలపై ఎగురుతూ నిప్పంటుకొని కూలిపోయినట్లు అనధికార వార్తలందినవి.

ఒకేసమయంలో హవానా, సాంటియాగో, జులియన్ విమాన స్థావరాలపై జరిగిన యీ దాడులకు అమెరికాయే కారణమని డా॥కాస్ట్రో ఆరోపించారు.

కాస్ట్రో నాయకత్వమును కూలద్రోయుటకు యత్నించుచున్న రెవల్యూషనరీ కౌన్సిల్ నాయకుడు డా॥ జోసే మిరో కార్డోనా న్యూయార్కులో ఒకప్రకటన చేస్తూ క్యూబా సాయుధ దళమే యీ దాడుల జరిపియుంటుందని ఆరోపించారు.

పరిస్థితులనాదుకొనుటకు సైన్యము సర్వసన్నద్ధంగా యుండుటకు కాస్ట్రో వుత్తర్వులు జారీచేశారు. గుటాలెమాల, సెంట్రల్ అమెరికాకు అప్పుడే సైనికులు అంపబడినారు.

లాలాగూడ రైల్వే పాఠశాల వార్షికోత్సవం

సికింద్రాబాద్, ఏప్రిల్ 16

రైల్వే బాలుర హయ్యర్ సెకండరీ పాఠశాల (లాలాగూడ) వార్షికబహుమతి ప్రదానోత్సవం మొన్న పాఠశాల ఆవరణలో జరిగింది సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ రఫీహైదరీ ఉత్సవమున కధ్యక్షతవహించారు

పాఠశాల విద్యార్థులు నిర్వహించిన వినోద కార్యక్రమం ఉత్సవమునకు విచ్చేసిన రైల్వే అధికారులను, ఉపాధ్యాయులను, తలిదండ్రులను ఆనందభరితంచేసింది.

లాలాగూడ రైల్వే పాఠశాలాధ్యక్షులు శ్రీ ఆర్. పి సింగ్, శ్రీ రఫీ హైదరీ స్వాగతంచెపుతూ పాఠశాల కార్యక్రమాలను, సాధించిన విజయాలను వివరించారు. త్వరలోనే పాఠశాల మంచి భవనంలోకి తరలించబడుతుందని పాఠశాలాభివృద్ధిని ఆయన వెల్లడించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ సర్సింహం పాఠశాల వార్షిక నివేదికను చదివారు.

శ్రీ రఫీహైదరీ మాట్లాడుచు బాలశాల విద్యా, సాంస్కృతిక, క్రీడా రంగాలలో ముందంజ వేయుచున్నందుకు ప్రధానోపాధ్యాయుని, విద్యార్థులను అభినందించారు.

శ్రీ రఫీ హైదరీ బహుమతుల ప్రదానం చేయుటతో కార్యక్రమం ముగిసింది

ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 16

అఖిల భారత అయుర్వేద విద్యాపీఠము (ఢిల్లీ) మరియు ఆంధ్రాయుర్వేద పరిషత్తు (విజయవాడ) పరీక్షలయందు ఉత్తీర్ణులయినవారు వైద్యుల రిజిస్ట్రేషన్ కొరకు 40 సంవత్సరాల వయస్సులోపుగల వైద్యులకు పర్మాటు చేసిన ప్రభుత్వ పరీక్షలతో నిమిత్తము లేకుండా రిజిస్ట్రేషను చేయవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు మార్చి 6, 1961 న యం.ఎస్. నెం. 617 జి.ఓ. ద్వారా తెలియపర్చియున్నారు. కావున ఆయుర్వేదాచార్య, ఆయుర్వేద విశారద, వైద్యాచార్య, వైద్యవిశారద, ఆయుర్వేద భిషక్, వైద్యవిదాన్ పరీక్షలయందు ఉత్తీర్ణులై పట్టములు పొందినవారు వెంటనే రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తును, దరఖాస్తుతోపాటు తమ సర్టిఫికేటును రిజిస్ట్రార్, ఆయుర్వేదికుబోర్డు మోతిగల్లీ- హైదరాబాద్‌నకు పంపుకోవాలని, లోగడనే ప్రావిజినల్‌గా రిజిస్ట్రేషన్ పొందినవారు వెంటనే తమ ప్రావిజినల్ సర్టిఫికేటు, పై సంస్థలవారిచే పొందబడిన సర్టిఫికేటు రిజిస్ట్రార్ ఆయుర్వేదికు బోర్డుకు పంపుతూ ప్రభుత్వంవారు జారీచేసిన జి.ఓ. నెంబరువేసి ప్రభుత్వ పరీక్షలతో నిమిత్తంలేకుండా రిజిస్టరుచేసి పర్మనెంటు రిజిస్ట్రేషను సర్టిఫికేటు పంపమని వాగ్రియాలని రిజిస్ట్రేషను పారములు వగయిరా విషయములకు 37 నయాపైసలు పోస్టేజి సంపిన ఉచితముగా ఫారములుపంపబడునని ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు కార్యదర్శి ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఇల్లెందు మునిసిపాలిటీ స్థలాలు

ఇల్లెందు, ఏప్రిల్ 16

ఇల్లెందు పురపాలక సంఘ మాజీ సభ్యులు శ్రీ యం.వి. గోవర్ధన్ గారు సింగరేణి కాలరీస్ కంపెనీవారు మునిసిపాల్టీపై తీసుకున్న చర్యలను గూర్చి ఈ దిగువ ప్రకటన గావిస్తున్నారు:

ఇంతవరకూ మునిసిపాలిటీ ప్రాంతముగా పరిగణించబడుతూ ఉన్న దాదాపు సు. 421-00, సర్వేనంబరు 587 గల భూమి సింగరేణి కాలరీస్ కంపెనీ వారికి చెందినదంటూ స్థానిక కోర్టునుండి యింజక్షన్ ఆర్డర్ పొందుట జరిగినది. కోర్టు ఉత్తర్వులు ప్రజలకు తెలియుటకుగాను చాటింపు ద్వారా ఎరుక చేశారు.

కొంతకాలం క్రితం తమకు చెందిన భూమిపై జోక్యం కలిగించుకొనగూడదని ప్రాతపూర్వకంగా ఎన్నోసార్లు మునిసిపాలిటీ వారికి తెలియజేశారు. కాలరీవారిని లక్ష్యపెట్టక తమకుఇష్టం వచ్చిన వారలకు భూములు గృహాలు నిర్మించుకొనుటకు ఇచ్చారు. ఇకగత్యంతరము లేక సింగరేణికాలరీస్ కంపెనీ వారు కోర్టునుండి ఉత్తర్వులు గైకొన్నట్లు కంపెనీ ముఖ్య ప్రతినిధి వలన తెలుస్తున్నది.

మునిసిపాలిటీ నుండి అక్రమముగా భూములు యివ్వబడుచున్నవి. ఎంతోకాలము నుండి కోరుచున్న ప్రజలకు భూములు యివ్వకుండా మున్సిపాలిటీలోనున్న ఉద్యోగులకు యిచ్చారు. అట్టిభూములు ఉత్తమముగా మరికొందరికి నామమాత్రమయిన ధరలో ఇవ్వబడినవి. ఈ భూములపై ప్రజలు పందుగా దరఖాస్తులు యిచ్చారు. ప్రజలకు న్యాయపరతతో యివ్వక తక్కువ ధరలు వేసుకొంటూ అనుకొన్న వారలకు పంచటం జరిగింది. ఈ విధ సమస్యలను గురించి సంఘ సభ్యులు పార్టీపరముతో ప్రవర్తించుచున్నారు. సంఘ సభ్యులలో సంతోషం మరియు తెలుగుకు అవుతున్నది. సంఘ సభ్యులు పైవిధముగా మాలేరందరు ప్రజలకు చాలా చెయ్యవలసిన కార్యక్రమాలు.

సింగరేణి కాలరీస్ వారుకోర్టునుండి తీసుకొన్న ఇంజక్షన్ ఆర్డర్ నిత్య ప్రజలు ఉల్లంఘించుట ప్రకటించారు.

[illegible] అక్రమముగా [illegible] ఉన్నట్లు [illegible] గమనించారు. కోరుచున్నాను.

వోర్లీన కొండల అభివృద్ధి సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 16

వోర్లీన కొండల అభివృద్ధి సంఘములో పదహారుజిల్లా ఆరోగ్యశాఖాధికారిని. జిల్లా పౌర సంబంధముల శాఖాధికారిని అదనపు సభ్యులుగా చేర్చుతూ దానికి ప్రభుత్వం ఆదేశించింది.

టాక్సీ ఛార్జీలు

హైదరాబాదు ప్రాంతీయ రవాణా సంస్థ క్రిందనున్న ప్రాంతంలోని టాక్సీ కార్ల డ్రైవర్లను 1961 జనవరి 12వ తేదీ నోటీసులో నిర్దేశించిన ప్రకారం ఛార్జీలు వసూలు చేయవలసిందిగా కోరడమైనది. నోటీసుపతిని ప్రయాణీకులు పరిశీలించడానికి వీలుగా కోర్టులో అంటించి వుంచవలసిందిగా కూడా వారిని కోరడం జరిగింది ఒక వేళ టాక్సీడ్రైవర్లు నిర్ణీతరేటు కంటె హెచ్చు ఛార్జీలు అడగటంగానీ దాచే నోటీసు నిబంధనలను పాటించ నిరాకరించడంగాని జరిగితే ప్రయాణీకులు సమీపంలోనున్న ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లోగానీ లేదా హైదరాబాదులోని ట్రాఫిక్ లైసెన్సింగ్ డిప్యూటీ పోలీసు కమీషనరుకుగాని ఆ విషయంలో తగు చర్యతీసుకునే నిమిత్తం ఫిర్యాదు చేయవచ్చు.

వర్తకులకు జరిమానాలు

1951వ సంవత్సరపు హైదరాబాద్ దుకాణములు, వ్యాపార సంస్థలచట్టం నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి దిగువ పేర్కొన్న దుకాణదార్లకు వారి వారి పేర్లకు ఎదురుగా తెలియజేసిన మొత్తాల మేరకు జరిమానాలు విధించడమైనది:-

1. శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, ఉమేశ్వర్ కలర దుకాణం, కట్టెల మండి, హైదరాబాదు రు. 15. 2. శ్రీ ఎస్. నారాయణస్వామి, ఎస్. బాలయ్య అండ్ సన్స్, కట్టెలమండి రు. 15. 3 శ్రీ భీమ్‌రావు, కిరాణ దుకాణం, గోషామహాల్, రు. 5. 4 శ్రీ స్వామి, న్యూభాత్ హిందూ హోటల్, నాంపల్లి రు. 10. 5. శ్రీ నీలకంఠం బాలకిష్టయ్య, బట్టల దుకాణం. సుల్తాన్ బజారు రు. 30. 6 శ్రీ నీలకంఠం బాలకిష్టయ్య బట్టల దుకాణం సుల్తాన్‌బజారు రు. 10. 7. శ్రీ విష్ణునగరె న్యూగాండ్ టేటర్స్ యజమాని రు. 10.

సికింద్రాబాదులో శంకరజయంతి

నేటి కార్యక్రమం ప్రకారం ఉదయం సాయంత్రం నిన్నటి మాదిరిగానే అభిషేకము పూజ అర్చనాదులు వేదపఠన శంకరవిజయ పారాయణ భాష్యప్రవచనము, రామాయణం, వేదములోని అపూర్వ విషయాలను గురించి ప్రసంగాలు జరుగుతాయి. అనంతరం శ్రీ నూకల చిన సత్యనారాయణశాస్త్రి పాటకచేరి చేస్తారు.

సురభి సమాజంచే తెలుగులో టాగూర్ నాటక ప్రదర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 16

టాగూర్ శత జయంత్యుత్సవాల సందర్భంలో కేంద్రప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ రవీంద్రనాథ టాగూరు విరచిత నాటకాలను తెలుగులో ప్రదర్శించుటకు న్యూ పూర్ణానంద సురభి నాటక సమాజానికి 7 వేల రూపాయలను మంజూరుచేసింది. తెలుగులోకి అనువదించబడిన టాగూర్ నాటకాలను ప్రదర్శించే అవకాశం ఈ నాటక సమాజానికే అందించింది.

శ్రీ మల్లాది వేంకట కృష్ణశర్మ టాగూర్ విరచిత శాస్త్రిఫైజ్ నాటకానికి తెలుగులో "నిస్సత్యము" అనే పేరుతో నాటకాన్ని వ్రాశారు. [illegible] సమాజ సభ్యులు త్వరలో ప్రదర్శిస్తారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షత

సర్వోదయపురం, ఏప్రిల్ 16

ఏప్రిల్ 10 వ తేదీ రాత్రి 10గంటలకు ఇక్కడజరిగిన ఆంధ్రప్రదేశ్ లోక సేవకుల సమావేశంలో [illegible] సంయోజకులుగా ఉంటున్న శ్రీ ప్రభాకర్‌ని అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. డా॥ రాజశేఖర్ రావు సూచించగా [illegible] టూరి [illegible] సమర్థించారు.

[illegible] సంవత్సరాల క్రితం [illegible] కోట (సంజాయి) లో శ్రీ [illegible] సమక్షంలో శ్రీ ప్రభాకర్ సంయోజకులుగా ఎన్నుకోబడినారు.

సుల్తాన్‌బజార్‌లో వచ్చే విద్యాసంవత్సరము నుండి వైద్య కళాశాల

హైదరాబాద్, ఏప్రిల్ 16

వచ్చే విద్యా సంవత్సరము నుండి అర్బులో శిక్షణ గరపుటకు వైద్య కళాశాల నారంభములో ప్రారంభించబడును. సుల్తాన్ బజారులో యేర్పాటు చేయబడనున్న యీ కళాశాలలో ప్రారంభదశలో పి.యు.సి మాత్రమే వసతి కల్పించబడుతుంది.

చరిత్ర ప్రసిద్ధమైన కంజంచెరువు పరిశీలన

గిద్దలూరు తాలూకా గ్రామాల్లో మంత్రుల పర్యటన

కర్నూలు, ఏప్రిల్ 16

గిద్దలూరు తాలూకా మారుమూల గ్రామాలలో ఒకటైన అకివీడులోయీ నెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో తన ప్రభుత్వం హరిజనులకు, తదితర వెనుకబడిన తరగతులకు చెందిన వారికి సంబంధించిన ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచడానికి కృషిచేయ నిశ్చయించిందని చెప్పడించారు. ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత పి. డబ్ల్యు.డి. మంత్రి ప్రణాళికల మంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉపన్యసించిన సభకు సుమారు 10 వేల మంది ప్రజలు హాజరైనారు. ముఖ్యమంత్రి పర్యటనలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పాల్గొన్నారు.

సభకుముందు రాష్ట్ర మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కొండ ప్రాంతాలకు చెందిన గ్రామాలను కలుపు అకివీడు పాపినేనిపల్లి గ్రామాల మధ్య రిలక్షల ఖర్చుతో నిర్మించిన రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. తర్వాత ముఖ్యమంత్రి జిల్లా పరిషత్ హైస్కూల్ భవనానికి శంకుస్థాపన చేశారు పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండెకంటి వెంకట సుబ్బయ్య పంచాయతీ బోర్డు భవనానికి పునాదిరాయి వేశారు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య పంచాయతీ సమితి సొమ్ముమంజూరు చేసిన స్కూల్, భవనానికి శంకుస్థాపన చేశారు. మద్దూరు సుబ్బారెడ్డి ఎలిమెంటరీ స్కూలును ఆవిష్కరించారు.

సభ జరిగే ప్రాంతానికి గౌరవపురస్సరంగా ప్రజలు మంత్రులను ఊరేగింపులో తీసుకు వెళ్లారు. తర్వాత గిద్దలూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. వి. నారాయణరెడ్డి ముఖ్యమంత్రికి తదితర మంత్రులకు స్వాగతం చెప్పారు.

ఆకివీడు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు మంత్రులకు అందకేసిన మెమొరాండంలో స్థానికుల ఉపయోగార్థం మూడు యిరిగేషన్ పథకాలను అమలుపరచవలసిందని అభ్యర్థించారు. గిద్దలూరు తాలూకా పర్యటనలో ఆకడి మారుమూల గ్రామాలను సందర్శించి ఆ ప్రాంతాలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు యీనెల 11 న ముఖ్యమంత్రి పర్యటనలో వెంటవచ్చిన యిద్దరు మంత్రులతో కలసి నాలుగు వందల యేండ్ల నాడు కృష్ణదేవరాయల కాలంలో త్రవ్వబడ్డ కంజంచెరువును తిలకించారు

ఆ కాలంలో గుండ్లకమ్మవాగు నీటిని దీనిలోకి మళ్ళించి దానితో రెండు వేల ఎకరాల భూమిని సాగులోకి తీసుకు రావటం జరిగింది. ప్రస్తుతం దాని ఆయకట్టు క్రింద సాగు అవుతున్న భూమి 10 వేల యకరాలకు పెరిగింది మంత్రులు దీనిని చూచే సమయానికి యీ సంవత్సరంలో మంచి వర్షాలుపడనందున చెరువులో చుక్కనీరు కూడా లేదు. మంత్రులకు, (యిక్కడ వున్న సమయంలో) రైతు ప్రతినిధులు పంటలు పండించడానికి కాలువల ద్వారా నీరు సరఫరా చేయవలసిందని కోరుతూ మెమొరాండాలు అందచేయగా ముఖ్యమంత్రి పి. డబ్ల్యు. డి మంత్రితోను నీటివనరులశాఖకు చెందిన అధికార్లతోను యీ విషయమై చర్చలు జరిపి కంబంపట్నానికి వెళ్ళారు. కంబంపట్టణంలో రేపు వారప్పేట పంచాయతీ సమితి యేర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో మంత్రులు పాల్గొన్నారు.

అక్కడ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ భవనానికి మంత్రి శ్రీ అల్లూరి. పశువుల ఆసుపత్రి భవనానికి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శంకుస్థాపన చేశారు.

బ్లాక్ మేళా ఉత్సవాల సందర్భంలో పంచాయతీ సమితి యేర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రధాన మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షత వహించారు. మేళా ఉత్సవాలకు హాజరైన ముఖ్య మంత్రికి, పబ్లిక్ వర్క్సు మంత్రికి మనంగా స్వాగతమిచ్చిన తర్వాత సభలో సమితి అధ్యక్షుడు శ్రీ జి. వెంకయ్య స్వాగత వచనాలు అందచేశారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ మూర్తి రెడ్డి కంజంచెరువు ఆయకట్టుదార్ల తరపున మెమొరాండం సమర్పించారు. సభలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పి. డబ్ల్యు డి మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, ప్రణాళికల మంత్రి శ్రీ పి రంగారెడ్డి సభలో చేసిన ప్రసంగాలలో తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలనుగురించి, రాష్ట్రంలో యింతవరకు జరిగిన ప్రగతి పథకాలను వాటి ఫలితాలను పరిపాలనావిషయాలలో ప్రభుత్వ దృక్పథాన్ని వివరించారు మేళా ఉత్సవాలకు, సభకు పరిసర గ్రామాల నుంచి 15 వేల మంది ప్రజలు హాజరైనారు.

చేనేత నూలుకు ఎక్సైజు పన్ను మినహాయించాలి

అఖిలభారత చేనేత బోర్డు అభ్యర్థన

బొంబాయి, ఏప్రిల్ 16

అఖిలభారత చేనేత పరిశ్రమల బోర్డు యీనెల 14న బొంబాయిలో సమావేశమై యీ పరిశ్రమలలో ఉత్పత్తిఅయ్యే అన్నిరకాల (నెంబర్ల) నూలును ఎక్సైజ్ సుంకంనుంచి మినహాయించ వలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానం చేసింది.

చేనేతపరిశ్రమలో పనిచేస్తున్న 75 లక్షల కార్మికుల భవిష్యత్తు దృష్ట్యా యీ పరిశ్రమకు ఎక్సైజు పన్ను వర్తింపచేయకుండా చూడవలసిందని ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని పేర్కొంటూబోర్డుతరపున ఒకపత్రికా ప్రకటన విడుదల చేయబడినది.

విజయవంతమైన 5 వ వారం

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆసాపారేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

బసంత్ అజంతా

హైదరాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) నేడు 9 ఆటలు: 3-30, 6-30, 9-30.

సికింద్రాబాద్ నేడు 2 ఆటలు: 6-15. 9-15

బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ.

(Bahar)

నేటి రాత్రి నేటి రాత్రి

K. A. S. ప్రొడక్షన్స్ సమర్పించు

B. V. N. ప్రొడక్షన్స్ వారి:

పాపాల భైరవుడు (తెలుగు)

తా: అంజలీదేవి, దేవిక, సంధ్య, బాలాజి, నంబియార్, దీప్పు, గోపాల్, రాజ్‌కుమారి.

ప్రకాష్ మంగల్‌వాట్. రాహత్ ముషీరాబాద్. చిత్రా సికింద్రాబాద్.

ఆటలు: 6-15 మరియు 9-30.

మరియు లక్ష్మి వరంగల్. శ్రీ వెంకటలక్ష్మి టాకీస్ ఖమ్మం.

తదుపరి మార్పు: ప్రభాత్- నిజామాబాద్.

—పూర్తి విడుదల.

6 వ సంయుక్త వారము

వర్మాంట్ ఆర్టు పిక్చర్సు

భార్యాభర్తలు

నాగేశ్వరరావు కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, రమణారెడ్డి,

రమణ్ రాజేశ్వర్ శ్రీనివాస్

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్.

నేడు 3 ఆటలు: 6-00, 9-30.

—నవయుగ.

Edited [illegible] ished by N. Narotham Reddy
M[illegible] for the Golkonda Publication Ltd Colk[illegible]
Printig Press Hyderabad (A.P.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఎలక్ట్రికల్ ఇంజనీరు- (జనరల్)

కార్యాలయం, హైదరాబాదు.

టెండరు ప్రకటన

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం	కంట్రాక్టు మొత్తం	డిపాజిట్
1.	హైదరాబాద్ - దక్కన్ సుల్తాన్ బజార్‌లోని మాతృసెనిటీలో నిర్మించిన వైద్య కళాశాల నూతన భవనానికి విద్యుద్దీపాలు మొదలైన వాటిని అమర్చడం (వైరింగ్, స్విచ్ గేర్)	రు. 93,120/-	రు. 87,700/-	రు. 2,198/-
2.	హైదరాబాద్ - దక్కన్ సుల్తాన్ బజారులోని మాతృసెనిటీలోనిర్మించిన వైద్య కళాశాల నూతన భవనానికి విద్యుద్దీపాలు మొదలైన వాటిని అమర్చడం (ఫిట్టింగ్ వగైరా.)	రు. 95,895/-	రు. 45,623/-	రు. 1,141/-

కంట్రాక్టు సంబంధమైనవీ, టెండరు షెడ్యూళ్ల ప్రతులనూ హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) కార్యాలయం నుంచి పొందవచ్చును. షెడ్యూళ్ల ఖరీదు కిందట ప్రతివికి రూ. 10 - 20 లు బొమ్మల ఏరియా ప్రభుత్వ ప్రెస్‌లో "వ. వర్క్సు చెల్లింపులు- III: ఇతర చెల్లింపులు, ఆంధ్రప్రదేశ్ వి. వ. శాఖ ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) శాఖాకు సంబంధించినవి" అనే పేర్లు జమకట్టి చలాను తీసుకొని దానిని పై కార్యాలయంలో దాఖలు చేయవలెను.

టెండరు వేసిన తెరవడమును దిగువ సంతకం చేసినవారు 1961 మే 2 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు స్వీకరిస్తారు వాటిని అయన అదే రోజు తెరుస్తారు.

టెండరు షెడ్యూళ్లు 1961 మే 1 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయి.

(సం) ఎం. ఏ. సత్తార్

ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్)

ఆంధ్రప్రదేశ్.